www.prajanaava.in
Telugu Daily

# ప్రజానావ

ప్రతి అక్షరం జనం కోసం..

పేజీలు : 08 | వెల : 5.00

Published from: Karimnagar, Circulated to: Hyderabad, Karimnagar, Warangal, Khammam, Nalgonda, Mahabubnagar, Nizamabad

హైదరాబాద్ | సంపుటి : 2 | సంచిక : 57 | శనివారం |10 ఆగస్టు 2024



భారత్‌కు మరో కాంస్యం

8 లో..



## పెద్దపూర్ గురుకులంలో
# మళ్లీ ఘోరం!

### ముగ్గురు విద్యార్థులకు అస్వస్థత
### ఒకరు విద్యార్థి మృతి
### మరో ఇద్దరి పరిస్థితి విషమం

- ప్రిన్సిపాల్‌ను సస్పెండ్ చేసినా మారని సిబ్బంది నిర్లక్ష్యం
- ఒక విద్యార్థి చనిపోయి.. మరో ఇద్దరు హాస్పిటల్‌లో చేరిన విషయం తెలియని ఇన్‌చార్జి ప్రిన్సిపాల్
- ఎమ్మెల్యే - ఆర్డీవో వచ్చేదాకా మొద్దు నిద్దుర
- జిల్లా నేతలు - పోలీసుల హడావుడి
- సిబ్బంది నిర్లక్ష్యంపై అదనపు కలెక్టర్‌కు ఎమ్మెల్యే ఫిర్యాదు
- ఆందోళన చెందుతున్న విద్యార్థులు
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తల్లిదండ్రులు

జగిత్యాల జిల్లా మెట్‌పల్లి మండలం పెద్దాపూర్ గురుకులంలో మళ్లీ ఘోరం జరిగింది. 15 రోజుల క్రితం ఒక విద్యార్థి చని పోయి.. మరో ఇద్దరు విద్యార్థులు నిమ్స్ లో చికిత్స పొందుతుం డగానే.. శుక్రవారం మళ్లీ అలాగే ఇంకో విద్యార్థి చనిపోయాడు. మరో ఇద్దరు విద్యార్థుల్లో ఒకరు మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో.. మరో విద్యార్థి నిజామాబాద్ ప్రైవేటు దవాఖానలో చికిత్స పొందు తున్న విషయం కలకలం సృష్టిస్తోంది.

- కోరుట్ల, ప్రజానావ

4 లో..

## రాష్ట్రంలో పెట్టుబడులకు
# ముందుకు రండి

### ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపు
### ఐటీ సర్వ్ అలయన్స్ సమావేశంలో రేవంత్ రెడ్డి

**హైదరాబాద్ బ్యూరో, ప్రజానావ:**

రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు రావాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అమెరికాలోని ఐటీ సర్వీసెస్ కంపెనీల ప్రతినిధులకు పిలుపుని చ్చారు. ఐటీ సంస్థల అసోసియేషన్ ఐటి సర్వ్ అలయన్స్ సమావేశంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్‌బాబు పాల్గొన్నారు. హైదరాబాద్ అభివృద్ధిలో భాగంగా చేపడుతున్న ప్రాజెక్టుల్లో ప్రవాసులు భాగస్వామ్యం పంచుకోవాలని కోరారు.

మిగతా 2 లో





## ఆగస్టు 15లోపు
# ₹2లక్షల రుణమాఫీ

### వైరా సభ ద్వారా రైతులకు రుణవిముక్తి ప్రకటన
### రైతులతో ఆనాడు భారీ బహిరంగ సభ
### ఇందిరమ్మ రాజ్యంతో రైతుల్లో ఆనందం
### డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి

**ఖమ్మం, ప్రజానావ:** రెండు లక్షల వరకు ఆగష్టు 15లోపు చేస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ రాజ్యంలో నిబద్ధతతో పని చేస్తున్నామన్నారు. ఆగస్ట్ 15లోపు రుణాలు వైరాలో భారీ రైతు బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రివర్గం, ఎమ్మెల్యేలు పెద్ద ఎత్తున పాల్గొంటారన్నారు. వైరా నుంచి ఆగష్టు 15న రాష్ట్రంలో రైతులకు రుణ విముక్తి చేస్తామని


మిగతా 2 లో



## మనీష్ సిసోడియాకు
# భారీ ఊరట

- బెయిల్ మంజూరు చేసిన సుప్రం కోర్టు
- 17 నెలల సుదీర్ఘ కాలం తరవాత విముక్తి

3 లో..



## సుప్రీంలో కవిత
# బెయిల్ పిటిషన్

### సోమవారం విచారణకు వచ్చే ఛాన్స్





# ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

- కాళేశ్వరంలో ప్రజల సొమ్ము లూటీ
- సీతారామ ప్రాజెక్టులోనూ 8వేల కోట్లు కాజేశారు
- ప్రాజెక్ట్ నిర్మాణ పనులను పరిశీలించిన పొంగులేటి

**ఖమ్మం, ప్రజానావ:**

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత వచ్చిన కేసీఆర్ ప్రభుత్వం ప్రాజెక్టుల పేరుతో దోచుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివా సరెడ్డి మరోమారు ఆరోపించారు. కాళేశ్వరం, ఇరిగేషన్‌లో ప్రజల సొమ్ము లూఠీ చేశారని ఆరోపణలు చేశారు. శుక్రవారం నాడు ఏన్కూర్ వద్ద సీతారామ ప్రాజెక్ట్ కాలువల నిర్మాణ పను లను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఇరిగేషన్ కార్పొరే షన్ చైర్మన్ మువ్వ విజయబాబు పరిశీలించారు. ఈ సం దర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... రీ డిజైన్ పేరుతో సీతారామ ప్రాజెక్టుకు

మిగతా 2 లో

## సుంకిశాల ప్రాజెక్టుపై
# అసత్య ప్రచారం

### రిటైనింగ్ వాల్ కూలినా ఎందుకు దాచి పెట్టారు
### సుంకిశాలతో నగర నీటి అవసరాలు తీర్చాం
### నగర నీటికోసం చంద్రబాబు, వైఎస్ కృషి చేశారు
### సుంకిశాల ఘటనకు సీఎం రేవంత్‌దే బాధ్యత
### మంచి జరిగితే వారి ఖాతాలో..లేకపోతే మా ఖాతాలోనా?
### ప్రభుత్వంపై మండిపడ్డ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

**హైదరాబాద్, ప్రజానావ:**

సుంకిశాల ప్రాజెక్టుపై రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తోందని భారాస కార్యని ర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడి యా సమావేశంలో ఆయన మాట్లాడారు. హైదరాబాద్ నీటి అవసరాల కోసం సుం కిశాల ప్రాజెక్టు ప్రారంభించా మని చెప్పారు. ప్రాజెక్టుకు పునరుజ్జీవం తెచ్చిందే భారా స ప్రభుత్వమని పేర్కొన్నారు.

మిగతా 2 లో



## కవిత 11 కిలోల
# బరువు తగ్గింది

- తీహార్ జైలులో అధ్వాన్నంగా పరిస్థితులు
- కవితకు బెయిల్ వస్తుందన్న ఆశతో ఉన్నాం : కేటీఆర్

2 లో..

# నరేందర్ ఇంట్లో సోదాలు

- భారీగా నగదు లభ్యం
- ఇంట్లో రూ.2.93 కోట్ల నగదును స్వాధీనం
- అత్యధికంగా నగదు పట్టుబడ్డ కేసుగా గుర్తింపు



2 లో..

## ఆగస్టు 15లోపు
# రెండు లక్షల రుణమాఫీ

(మొదటిపేజీ తరువాయి)

స్పష్టం చేశారు. రైతుల రుణమాఫీ చేయడం తమ అదృష్టంగా భావిస్తున్నామన్నారు. సీఎం రేవంత్ రెడ్డి చాలెంజ్ చేశారని.... కాంగ్రెస్ ఇచ్చిన మాటను నిలబెట్టడం కోసం వైరా సభలో రైతులు పండుగ లాగా పాల్గొని మన రైతాంగ సోదరులు మంచి సందేశం ఇచ్చేలా సభ జరుపుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం.. ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని రాష్ట్ర ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని భట్టి విక్రమార్క అన్నారు. శుక్రవారం విలేడియాతో మాట్లాడు తూ.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత 2 లక్షల రైతుల రుణ మాఫీ చేస్తాం అని హామీ ఇచ్చామని.. చేసి చూపిస్తున్నామని తెలిపారు. జూలై 15 న జీవో ఇచ్చామని.. 18 జూలైన ఒక లక్ష రూపాయల రుషమాఫీ 6,983 కోట్లు విడుదల చేశామని తెలిపారు. రెండవ సారీ రూ.6190.02 కోట్లతో జూలై మాసంలో మళ్ళీ విడుదల చేశామన్నారు. లక్షన్నర వరకు రుణం ఉన్న వాళ్ళందరికి నేరుగా 12289 కోట్లు 16.29 లక్షల కుటుంబాలకు నిధులు విడుదల చేశామని తెలిపారు. ÷రీష్ట్ర బ్జడెట్‌లో రుణ మాఫీ ఒక్కటే కాదు... రైతు భీమాకి సంబంధించి ఒక వెయ్యి , 500 కోట్లు రైతుల తరుపున ప్రభుత్వం కడుతుందన్నారు. క్రాప్ట్ ఇన్సూరెన్స్ కూడా చేస్తున్నామన్నారు. రైతులు కట్టాల్సిన రూ.1,350 కోట్లు కడుతున్నామని వెల్లడించారు. వ్యవసాయం, వ్యవసాయ అను బంధ రంగాలకు రూ.72 వేల కోట్లు కేటాయించామన్నారు. పండే ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుందన్నారు. ఉద్యానవన పంటలు, డ్రిప్, సింప్లన్‌కు ఆధునీకరణకు నిధులు మంజూరు చేశామన్నారు. రూ.1,450 కోట్లతో పూర్తి చేసే రాజీవ్, ఇందిరా సాగర్ ప్రాజెక్టులను రీ డిజైన్ చేసి సీతారామ పేరు పెట్టి కేసీఆర్ ప్రభుత్వం రూ.23 వేల కోట్లుకు పెంచి దోపిడీ చేసిందని ఆరోపించారు. ఆనాటి నుంచి కాంగ్రెస్ ఖండిస్తూ వస్తోందన్నారు. రూ.8 వేల కోట్లు ఖర్చు పెట్టినా ఒక ఎకరాకు నీరు ఇవ్వలేని పరిస్థితి ఉందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మంత్రుల సమక్షంలో రివ్యూ చేశామన్నారు. తక్కువ ఖర్చుతో నీళ్ళు పారించే విధానంతో అతి తక్కువ ఖర్చుతో కేవలం రూ.75 కోట్లతో లక్షన్నర ఎకరాలు పండిరచేలా సీతారామ ప్రాజెక్ట్ లింకు కెనాల్‌తో పనులు చేశామన్నారు. ఎన్ఎస్పీ లింకు , వైరా కెనాల్‌కు లింకు కలపటమే రేపటి కార్యక్రమమని... ఇదీ మా నిబద్ధతకు తార్కాణం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## రాష్ట్రంలో పెట్టుబడులకు
# ముందుకు రండి

(మొదటిపేజీ తరువాయి)




ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడు తూ.. 'ఎన్నో ఏళ్లుగా కష్టపడి చారిత్రాత్మకమైన హైదరా బాద్, సికింద్రాబాద్, సైబరాబాద్‌లను నిర్మించుకున్నాం. ఇప్పుడు మనందరం కలిసి ప్రపంచ స్థాయి నాల్గవ నగరంగా ఫ్యూచర్ సిటీని తయారు చేసుకుంటున్నాం. హైదరాబాద్లో ఇప్పుడు విరీరు పెట్టుబడి పెట్టే ప్రతి రూపాయి తప్పకుండా విరీ భవిష్యత్తుకు పెట్టుబడిగా ఉపయోగపడు తుంది..' అని స్పష్టం చేశారు. ÷రీబోయే దశాబ్దంలో హైదరాబాద్‌ను పునర్నిర్మించే భారీ వ్యూహంతో తమ ప్రభుత్వం ఫ్యూచర్ సిటీ, మెట్రో విస్తరణ , మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులను చేపట్టిందని ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు సభలో మాట్లాడారు. హైదరాబాద్ ను అర్టిఫిషియల్ ఇంటెలిజె న్సు టెక్నాలజీ సెంటర్ గా అభివృద్ధి చెందుతుందని, ప్రపంచ స్థాయి ప్రమాణాలున్న భవిష్యత్తు నగరంగా మారుతుందని అన్నారు. హైదరాబాద్ తో పాటు టైర్ 2 పట్టణాల్లోనూ సేవా రంగాలను వృద్ధి చేయటంతో పాటు తయారీ రంగాన్ని విస్తరించి అన్ని ప్రాంతాల అభివృద్ధికి సమతుల్యత పాటిస్తున్నామని చెప్పారు. రాబోయే దశాబ్దంలో తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 1 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా ఎంచుకున్నారని, ఈ వృద్ధిని సాధించేందుకు అందరూ కలిసిరావాలని శ్రీధర్ బాబు పిలుపునిచ్చారు. మెరికాలోని అన్ని ప్రతిష్టాత్మక ఐటీ కంపెనీల గొంతుకగా.. ఈ అలయెన్స్‌కు ప్రత్యేక గుర్తింపు ఉంది. ఈ ఏడాది చివర్లో వేగాస్‌లో ఐటీ సర్వ్ అలయెన్స్ తమ వార్షిక ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తోంది. అమెరికా మాజీ అధ్యక్షులు సహా పలువురు పేరొందిన లీడర్లు ఈ ఉత్సవాల్లో పాల్గొంటారు. బిల్ క్లింటన్, జార్జ్ డబ్ల్యూ బుష్, హిల్లరీ క్లింటన్, స్టీవ్ ఫోర్బ్స్ లాంటి ప్రపంచ దిగ్గజాలు హాజరవుతారు. ఈ ఉత్సవాలకు హాజరుకావాలని అలయెన్స్ ప్రతినిధులు ముఖ్యమంత్రిని ఆహ్వానించారు.

## పెద్దపూర్ గురుకులంలో
# మళ్లీ ఘోరం!

**మెట్‌పల్లి, ఆగస్టు 9 :** 15 రోజుల క్రింద ఒక బాబు చనిపోయిన ఘటన మరువక ముందే మరో విద్యార్థి గురుకుల పాఠశాలలో మృతి చెందడం జిల్లాలో కలకలం రేపింది. జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ గురు కుల పాఠశాలలో రాత్రి ముగ్గురు విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట్‌కు చెందిన ఎడమల అనిరుధ్ (11), మెట్ పల్లి మండలం ఆత్మకూర్ కు చెం దిన మొండి మోక్షిత్(13), మల్యాలజి మం డలం తాటిపల్లికు చెందిన అల్లి హేమంత్ (12) పెద్దపూర్ గురుకుల పాఠశాల లో ఆరవ తరగతి చదువుతున్నారు.రాత్రి తీవ్ర కడుపు నొప్పితో బాధపడటంతో అనిరుధ్ ను చికిత్స నిమిత్తం హాస్పిటల్ తరలిస్తుండగా మార్గమధ్య లో మృతి చెందాడు.శుక్రవారం ఉదయం మోక్షిత్, హేమంత్ లకు సైతం అస్వస్థత కు గురికావడం తో మెట్‌పల్లి ప్రభుత్వ హాస్పిట ల్ కు తరలించారు. పరిస్థితి విషమించడంతో ఇద్దరిని మెరుగైన వైద్య చికిత్స నిమిత్తం నిజామాబాద్ హాస్పిటల్ తరలించారు.పాఠశాలలో తరుచూ ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోవడంపై తల్లిదండ్రులు అసలు ఏం జరుగుతుందో ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



## ప్రాజెక్టుల పేరుతో భారీగా దోపిడీ

(మొదటిపేజీ తరువాయి)

రూ. 18వేల కోట్లతో కేసీఆర్ ప్రభుత్వం పనులు చేపట్టి రూ.8 వేల కోట్ల ప్రజల సొమ్మును కాజేసిందని విమర్శించారు.రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రాజెక్టులు అన్ని సాగులోకి తెచ్చి రైతులకు ఉపయోగపడాలని శరవేగంగా పనులు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. సీతారామతో లక్షా 35 వేల ఎకరాలు వైరా, లంకా సాగర్ ప్రాజెక్టులు మైనర్ ఇరిగేషన్‌లో అనుసంధానం చేస్తున్నామని అన్నారు. ఈ నెల 15వ తేదీన సీఎం రేవంత్ రెడ్డి సీతారామ ప్రాజెక్ట్‌ను ప్రారంభిస్తారని వెల్లడిరచారు. రాబోయే కొద్ది రోజుల్లో సీతారామ ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టుకు అడ్డంకులు ఉన్నా అధిగమిస్తామని అన్నారు. లక్షా 75 వేల ఎకరాలు సాగులోకి మొదటి విడతలో తీసుకురాబోతున్నామని చెప్పారు. రైతుల రుణమాఫీ చేశామని తెలిపారు. రూ.లక్షా 50 వేల నుంచి 2లక్షల వరకు బ్యాంకులో రుణం ఉన్న అన్నదాతలకు మాఫీ చేస్తామని, రూ.31వేల కోట్లు రైతులకు ఇచ్చే పరిస్థితి లేదని.. అయినా రైతుల ప్రభుత్వం కాబట్టి రుణమాఫీ చేశామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. రూ. 2లక్షలకు పైగా రుణాలు దాటిన రైతులు నగదు చెల్లించాలని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లు అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇస్తామని అన్నారు. మొదటి విడతగా 4లక్షల ఇళ్లు అందజేస్తామని ప్రకటించారు. కేసీఆర్ ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు అసంపూర్తిగా ఉన్నాయని చెప్పారు. నిరుపయోగంగా ఉన్న ఇళ్లను పూర్తి చేస్తామని అన్నారు. తెల్ల రేషన్ కార్డుల కోసం పేదలు ఎదురు చూస్తున్నారన్నారు. హెల్త్ కార్డు... తెల్లరేషన్ కార్డులు త్వరలోనే ఇస్తామని ప్రకటించారు. ధరణీ అనే భూతంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని దానికి మోక్షం కల్పిస్తామని తెలిపారు. అద్భుతమైన రెవెన్యూ చట్టం తీసుకుని రాబోతున్నామని స్పష్టం చేశారు. 80 వేలు పుస్తకాలు చదివిన దొరవారు సూచనలు చేస్తే పరిశీలించడానికి తమ ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇందిరమ్మ రాజ్యం ప్రతి ఒక్కరి కలను నెరవేరుస్తుందని ఉద్ఘాటించారు. ప్రభుత్వ భూమి, నిధులు దుర్వినియోగం కాకుండా కాపాడతామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## కవిత 11 కిలోల బరువు తగ్గింది

- తీహార్ జైలులో అధ్వాన్నంగా పరిస్థితులు
- కవితకు బెయిల్ వస్తుందన్న ఆశతో ఉన్నాం : కేటీఆర్

**హైదరాబాద్, ప్రజానావ:** దిల్లీ మద్యం కేసులో ఆప్ నేత మనీశ్ సిసోడియాకు బెయిల్ వచ్చిందని.. అరవింద్ కేజ్రీవాల్, కవితకు కూడా వస్తుందని భావిస్తున్నామని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. ఛార్జ్‌షీట్ వేశాక జైల్లో ఉంచాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. కవితకు బెయిల్ ఇవ్వాలని కోరుతూ పిటిషన్ దాఖలు చేశామన్నారు. త్వరలోనే బెయిల్ వస్తుందని ఆశిస్తున్నామని చెప్పారు. జైల్లో కవిత 11 కిలోల బరువు తగ్గారని.. బీపీ, ఇతర ఆరోగ్య సమస్యలు ఎదుర్కొంటున్నారని కేటీఆర్ తెలిపారు. ఢల్లీ లిక్కర్ స్కామ్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు కవిత అరెస్టయి తీహార్ జైలులో ఉన్నారు. కవితను బయటకు తీసుకొచ్చేందుకు తెగ ప్రయత్నాలు చేస్తున్నారు. కానీ ఎలాంటి సానుకూల ఫలితం రాలేదు. తీహార్ జైలులో ఉన్న కవితతో మరోసారి భేటీ అయ్యారు కేటీఆర్. అనంతరం ఆయన విలేడియాతో మాట్లాడుతూ చేస్తూ కవితకు వచ్చేవారం బెయిల్ వచ్చే అవకాశం ఉందన్నారు. కవిత జైల్లో చాలా ఇబ్బందులు పడుతుందన్న కేటీఆర్.... ఇప్పటికి 11 కిలోల బరువు తగ్గిందన్నారు. లిక్కర్ కేసులో అరెస్టైన అయిన బీపీతో బాధపడుతుందని... రోజుకు రెండు బీపీ టాబ్లెట్లు వేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 11 వేలమంది ఖైదీల సామర్థ్యం ఉన్న జైలులో 30 వేలమంది ఖైదీలున్నారు.

## సుప్రీంలో
# కవిత బెయిల్ పిటిషన్

### సోమవారం విచారణకు వచ్చే ఛాన్స్




**న్యూఢిల్లీ:** హైదరాబాద్: భారాస ఎమ్మె ల్సీ కవిత సుప్రీకోర్టును ఆశ్రయించారు. దిల్లీ మద్యం విధానానికి సంబంధించి ఈడీ, సీబీఐ నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరు తూ కవిత దాఖలు చేసిన పిటిషన్లను తిరస్క రిస్తూ జులై 1న దిల్లీ హైకోర్టు తీర్పు ఇచ్చింది. ఆ తీర్పును సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జాబితాలో కవిత పిటిషన్ లిస్ట్ అయింది. జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కె.వి.విశ్వనాథన్ ధర్మాసనం విచారణ చేపట్టనుంది. గత ఐదు నెలలుగా కవిత తిహాడ్ జైలులోనే ఉన్న విషయం తెలిసిందే.మరోవైపు.. దిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన దిల్లీ మాజీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోదియా జైలు నుంచి శుక్రవారం విడుదలయ్యారు. సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో తిహాడ్ జైలు నుంచి 17 నెలల తర్వాత ఈ సాయంత్రం బయటకు వచ్చారు.

# సుంకిశాల ప్రాజెక్టుపై అసత్య ప్రచారం

(మొదటిపేజీ తరువాయి)

నాగార్జునసాగర్‌లో డెడ్‌స్టోరేజ్ ఉన్నా హైదరాబాద్‌కు నీటి కొరత రాకూడదనే ఈ ప్రాజెక్టు చేపట్టామన్నారు. హైదరాబాద్‌తో పాటు చుట్టుపక్కల గ్రామాలకు సాగు, తాగునీటి కోసం ఇది ఉపయోగపడుతుందని చెప్పారు. కృష్ణా నదికి నాలుగేళ్లు నీరు రాకపోయినా సుంకిశాల ప్రాజెక్టుతో నీటి ఇబ్బందులు రావు. బెంగళూరు, దిల్లీ, చెన్నైలో నీటి ట్యాంకర్ల కోసం ప్రజలు పోరాడుతున్నారు. హైదరాబాద్‌లో నీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడే పరిస్థితి లేదు. నగరంలో 50 ఏళ్ల తాగునీటి అవసరాలకు సరిపడేలా ప్రణాళికలు చేశాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సుంకిశాల ప్రాజెక్టును నిర్లక్ష్యం చేశారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల హైదరాబాద్‌కు తీరని నష్టం. సుంకిశాల ప్రమాదం జరిగినప్పుడు అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయి. ఈ ఘటన గురించి సభలో ఎందుకు ప్రకటన చేయలేదని అన్నారు. కావాలనే దీనిని దాచి పెట్టారని మండిపడ్డారు. విపత్తు జరిగిన విషయం ప్రభుత్వానికి తెలియదా? తెలిసి కూడా నొక్కి పెట్టారా? వద్దని వారించినా ఒత్తిడితో గేట్లు బిగించారని ఇంజినీర్లు చెబుతున్నారు. హడావుడి పనులతోనే సుంకిశాల ప్రమాదం జరిగింది. ఇంజినీర్ల పర్యవేక్షణ, పురపాలక శాఖ అజమాయిషీ లేకుండా పనులు చేపట్టారు. సుంకిశాల ఘటనకు ముఖ్యమంత్రిదే బాధ్యత అని ఆరోపించారు. మంచి అయితే వారి ఖాతా, చెడు అయితే మా ఖాతాలో వేస్తున్నారు. కాంగ్రెస్ నేతలకు పాలన చేతకాదు. సుంకిశాలను భారాస బృందం సందర్శిస్తుంది. విశ్రాంత ఇంజినీర్లను కూడా సుంకిశాలకు తీసుకెళ్తాం. కాంగ్రెస్ నేతల చిల్లర ప్రచారానికి ప్రకృతే సమాధానం చెబుతుందని కేటీఆర్ విమర్శించారు. హైదరాబాద్ నగర త్రాగునీటి అవసరాల కోసం సుంకిశాల ప్రాజెక్టును నిర్మించారని తెలిపారు. నల్గొండ రైతులు సాగునీటి అవసరాలు తీరకుండా హైదరాబాద్ నగరానికి సుంకిశాల నీళ్లను ఎట్లా తీసుకువెళ్తారని ఆందోళన చేశారన్నారు. రైతులను ఒప్పించి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం 90 మిలియన్ గ్యాలన్ల నీళ్లను సుంకిశాల నుంచి నీళ్లను హైదరాబాద్ నగరానికి ఇచ్చారని గుర్తుచేశారు. వైఎస్ హయాంలో 108 మిలియన్ గ్యాలన్ల నీటిని హైదరాబాద్‌కు తాగునీటి అవసరాల కోసం ఇచ్చారన్నారు. కేసీఆర్ వచ్చాక కాళేశ్వరం, సీతారామ లాంటి ప్రాజెక్టులు కట్టి రైతుల్లో సాగునీటికి ధోకా లేకుండా చేశారని తెలిపారు. కేసీఆర్ సుంకిశాల విషయంలో నాగార్జున సాగర్‌లో డెడ్ స్టోరేజీ ఉన్నా హైదరాబాద్ నగరానికి త్రాగు నీళ్లను ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. తాము సుంకిశాలకు వెళ్లి నల్గొండ, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చడానికి శంకుస్థాపన చేశామని చెప్పారు. సుంకిశాల నుంచి మూడు పైప్ లైన్ల ద్వారా నీళ్లను ఎత్తిపోసి హైదరాబాద్ నగరానికి నీళ్లను తీసుకువచ్చామన్నారు. ఎల్లంపల్లి నుంచి గోదావరి నీళ్లు, సుంకిశాల నుంచి క్రిష్ణా నీళ్లు, మల్లన్న సాగర్ నుంచి నీళ్లను హైదరాబాద్ నగరానికి తేవడమే లక్ష్యంగా కేసీఆర్ పని చేశారని చెప్పుకొచ్చారు. ఢల్లీలో నీటి కోసం యుద్దాలను చూస్తున్నామని... కానీ హైదరాబాద్ నగరానికి అలాంటి పరిస్థితి రాలేదన్నారు. చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డితో పాటు కేసీఆర్ హైదరాబాద్ నగరానికి నీళ్లను తేవడంలో కృషి చేశారన్నారు. సీతారామ ప్రాజెక్టును పూర్తి చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమన్నారు. సీతారామను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టినట్లు భట్టి విక్రమార్క గొప్పలు చెప్తున్నారని మండిపడ్డారు. తమ ప్రభుత్వం దిగిపోయాక ప్రభుత్వం సుంకిశాలను పట్టించుకోలేదని... అయితే హైదరాబాద్ నగరంలో త్రాగునీటికి ఇబ్బందులు వచ్చాక కాంగ్రెస్ ప్రభుత్వానికి సుంకిశాల గుర్తుకు వచ్చిందన్నారు. రాష్ట్రంలో మున్సిపల్ శాఖ పాలన పడకేసిందన్నారు. సుంకిశాల రిటైనింగ్ గోడ కూలిన రోజు ఆగస్టు 2న అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నాయని.. అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం స్టేట్మెంట్ ఇవ్వాలన్నారు. ప్రభుత్వం దృష్టికి ఈ విషయం వచ్చిందా? లేదా? అనేది స్పష్టం చేయాలని తెలిపారు. ప్రభుత్వం దృష్టికి రాకపోతే అంతకంటే సిగ్గుచేటు లేదని విమర్శించారు. ప్రభుత్వానికి తెలిసినా వారం రోజులు దాచిపెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హడావిడిగా ప్రభుత్వం గేట్లు అమర్చడం వలన ప్రమాదం జరిగిందన్నారు. కూలీలు షిఫ్ట్ మారే సమయంలో రిటైనింగ్ వా ల్ కూలడంతో ప్రమాదం తప్పిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మున్సిపల్ శాఖను తన వద్ద పెట్టుకుని పాలన గాలికి వదిలేశారని వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రభుత్వం ఉన్నప్పుడు మేడిగడ్డలో ప్రమాదం జరిగితే.. ప్రభుత్వం వెంటనే స్పందించిందన్నారు. ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమలులో ఉంది కాబట్టి అధికారులు, ఏజెన్సీ వెంటనే స్పందించారని తెలిపారు. సుంకిశాల ప్రమాదం జరిగినప్పుడు సీఎం రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో ఉన్నారన్నారు. ప్రభుత్వం ఏ ఏజెన్సీకి అయితే సుంకిశాల ప్రాజెక్టు అప్పగించిందో ఆ ఏజెన్సీని వెంటనే బ్లాక్ లిస్ట్‌లో పెట్టాలని సీఎం రేవంత్ రెడ్డికి ఇప్పటి వరకు తెలియకపోతే పరిపాలన విరీద పట్టు ఉన్నట్లా...? అని నిలదీశారు. బిఆర్ఎస్ పార్టీపైన చిల్లర దాడి చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. మంచి జరిగితే వాళ్ళ ఖాతాలో చెడు జరిగితే బీఆర్ఎస్ ఖాతాలో వేసే ప్రయత్నం కాంగ్రెస్ చేస్తోందని విమర్శలు గుప్పించారు. ఏజెన్సీని బ్లాక్ లిస్ట్‌లో పెడుతున్నట్లు డిప్యూటీ సీఎం ప్రకటించాలని డిమాండ్ చేశారు. మేడిగడ్డలో ప్రమాదం జరిగితే వెంటనే ఎన్.డి.ఎస్.ఏ వస్తుంది. మరి సుంకిశాలకు ఎందుకు ఎన్.డి.ఎస్.ఏ రాదా అన్నారు. బీజేపీ, కాంగ్రెస్ ఒక్కటే అని తాము అనకూడదా...? సుంకిశాల ప్రమాదంపై బీజేపీ నేతలు ఎందుకు మాట్లాడటం లేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భట్టి విక్రమార్క ఆలోచనా విధానం లోపభూయిష్టంగా ఉందన్నారు. సుంకిశాల ఘటనపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రభుత్వానికి తెలుసా అని అడిగారు. నిన్న హైదరాబాద్ నగరంలో మర్డర్ జరిగిందన్నారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు అదుపు తప్పాయన్నారు. మేడిగడ్డపై ప్రభుత్వం దుష్ప్రచారం చేసిందని, మేడిగడ్డ వద్ద పంపింగ్‌కు ఎలాంటి ఇబ్బంది లేదన్నారు. అన్నపూర్ణ, మల్లన్న సాగర్, కొండ పోచమ్మ సాగర్‌లోకి నీళ్లు వచ్చేది కాళేశ్వరం నుండి కాదా అని అన్నారు. కేసీఆర్‌కు మంచి పేరు రావద్దని ప్రభుత్వం భావిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ రెడ్డి అసమర్థత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. తమపైన ఆరోపణలు చేస్తున్నారని కేటీఆర్ వ్యాఖ్యలు చేశారు.

## నరేందర్ ఇంట్లో సోదాల్లో
# భారీగా నగదు లభ్యం

- ఇంట్లో రూ.2.93 కోట్ల నగదును స్వాధీనం
- అత్యధికంగా నగదు పట్టుబడ్డ కేసుగా గుర్తింపు

**నిజామాబాద్, ప్రజానావ:** ఎసిబి వలలో భారీ తిమింగలం పట్టుబడింది. రాష్ట్ర చరిత్రలోనే అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా అధికారులు అభివర్ణించారు. దీంతో నిందితుడు ఏమేరకు ఆస్తిపాస్తులను వెనకేసుకొచ్చాడో ఇట్టే అర్థమవుతుంది. ఈ కేసుకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళ్తే.. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంట్లో శుక్రవారం తెల్లవారుజామున ఎసిబి అధికారులు సోదాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఇంట్లో రూ.2.93 కోట్ల నగదును స్వాధీనం చేసుకున్నారు. ఆయన బ్యాంకు ఖాతాలో మరో కోటి రూపాయలు ఉన్నట్టు గుర్తించారు. 50 లక్షల రూపాయల విలువైన బంగారు ఆభరణాలతో పాటు విలువైన 17 ఆస్తి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.6.07 కోట్ల రూపాయలుగా ఎసిబి అధికారులు అంచనా వేశారు. రాష్ట్ర చరిత్రలోనే ఇది అత్యధిక నగదు స్వాధీనం చేసుకున్న కేసుగా ఎసిబి అధికారులు పేర్కొంటున్నారు. ఎసిబి డిఎస్పి నేతృత్వంలో శుక్రవారం తెల్లవారుజామున నగరంలోని వినాయక్‌నగర్‌లో నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లో రెవెన్యూ అధికారి నరేందర్ ఇంటికి వెళ్లి సోదాలు మొదలుపెట్టారు. అదే సమయంలో మూడుచోట్ల ఎసిబి అధికారులు తనిఖీలు చేశారు. ఆయా సోదాల్లో భాగంగా ఆయన ఇంట్లో భారీగా నగదు లభ్యం కావడంతో కౌంటింగ్ మిషన్‌లను అప్పటికప్పుడు తెప్పించి నగదును లెక్కించారు. నగదు నిల్వలను చూసి ఎసిబి అధికారులు సైతం నివ్వెరపోయారు. చిన్న చిన్న మూటల్లో 500 రూపాయలను కట్టలు కట్టి ఉన్నాయి. వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆయన ఇంట్లో ఉన్న ఆభరణాలతో పాటు నిజామాబాద్, హైదరాబాద్ ప్రాంతాలలో విలువైన స్థలాలకు సంబంధించి పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న పత్రాల విలువ సుమారు 6 కోట్ల పైచిలుకు ఉంటుందని అధికారులు అంచనా వేశారు. అలాగే నరేందర్‌తో పాటు ఆయన భార్య, తల్లి బ్యాంకు ఖాతాల్లోనూ కోటి రూపాయలు సైతం గుర్తించారు. నిందితుడు నరేందర్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.



# మనీష్ సిసోడియాకు భారీ ఊరట

• బెయిల్ మంజూరు చేసిన సుప్రం కోర్టు • 17 నెలల సుదీర్ఘ కాలంతరవాత విముక్తి

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 9 :** సిసోడియాకు సుప్రీంకోర్టులో భారీ ఊరట లభించింది. సుదీర్ఘ నిరీక్షణ అనంతరం ఆయనకు షరతులతో కూడిన బెయిల్‌ను సుప్రీం మంజూరు చేసింది. ఈ మేరకు ఢిల్లీ మాజీ డిప్యూటీ సీఎం, ఆప్ నేత మనీష్ సిసోడియా బెయిల్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పు వెలువడింది. ఎక్సైజ్ పాలసీ కేసులో 17 నెలల తర్వాత ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం తుది తీర్పును వెలువరించింది. ప్రతి సోమవారం దర్యాప్తు సంస్థ ముందు హాజరుకావాలని సిసోడియాను సుప్రీం ఆదేశించింది. సీబీఐ, ఈడీ కేసులను విడివిడిగా సుప్రీం విచారించింది. విచారణ పూర్తయిన అనంతరం కొద్ది రోజుల క్రితం తీర్పును రిజర్వ్ చేసి నేడు వెలువరించింది. ఈ క్రమంలోనే 17 నెలల తర్వాత మనీష్ సిసోడియా బయటకు రానున్నారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌కు ఢిల్లీ మద్యం విధానం కేసులో బెయిల్ లభించింది. ఇప్పుడు ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియాకు సైతం బెయిల్ మంజూరు కావడంతో ఆప్ నేతలు ఊపిరి పీల్చుకున్నారు. అవినీతి, మనీలాండరింగ్ కేసుల్లో సిసోడియాకు బెయిల్ సుప్రీం బెయిల్ ఇచ్చింది. ఏ నిందితుడిని కాలపరిమితి లేకుండా జైలులో ఉంచలేరని ధర్మాసనం వ్యాఖ్యానించింది. కేసు విచారణలో పురోగతి లేకపోతే... ఒక పరిమితి దాటిన తర్వాత జైలులో ఉంచలేరని పేర్కొంది. అలా కాదు అని... జైలులో ఉంచాలి అనుకుంటే ఆ వ్యక్తి హక్కులు హరించడమేనని సుప్రీం కోర్టు అభిప్రాయ పడింది. బెయిల్‌కి అప్లికేషన్ పెట్టుకోవడం, బెయిల్ పొందడం వారి హక్కు అని ధర్మాసనం పేర్కొంది. సిసోదియాకు బెయిల్ ఇవ్వొద్దు అని దర్యాప్తు సంస్థలు చేసిన వాదనలు అన్నింటినీ ధర్మాసనం తోసిపుచ్చింది. విచారణ ఆలస్యం కావడానికి సిసోడియా కూడా కారణమన్న ట్రయల్ కోర్టు ఆదేశాలను సైతం పక్కనబెట్టింది. ఈ విషయంలో ఢిల్లీ హైకోర్టు చేసిన ప్రతికూల వ్యాఖ్యలను కూడా సర్వోన్నత న్యాయస్థానం కొట్టివేసింది. బెయిల్ అనేది నియమమని.. జైలు మినహాయింపు అని ట్రయల్ కోర్టులు, హైకోర్టులు గ్రహించాల్సిన సమయం ఆసన్నమైందని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది. ట్రయల్ వేగంగా జరిగేందుకు సిసోడియా సహరించాలని ఆదేశాల్లో స్పష్టం చేసింది. సిసోడియా బెయిల్‌ను ఈడీ, సీబీఐ వ్యతిరేకించాయి. సిసోడియా విచారణకు సహకరించడం లేదని, జాప్యం చేస్తున్నారని, అనవసరపు పత్రాలను తనిఖీ చేయాలని కోరుతున్నారని సుప్రీంకోర్టుకు అడిషనల్ సొలిసిటర్ జనరల్ ఎస్వీ రాజు తెలిపారు. సిసోడియాకు బెయిల్ ఇస్తే సాక్ష్యాలను, సాక్షులను ప్రభావితం చేసే అవకాశం ఉందని బెయిల్ ఇవ్వొద్దని సుప్రీంకోర్టును దర్యాప్తు సంస్థలు కోరాయి. గతేడాది అక్టోబర్ నుంచి తనపై ఉన్న కేసుల్లో ఎలాంటి పురోగతి లేదని కాబట్టి తనకు బెయిల్ మంజూరు చేయాలని సుప్రీంకోర్టును సిసోడియా కోరారు.

# తెలంగాణ.. ఇకపై ఫ్యూచర్ స్టేట్

## అభివృద్ధికి చిరునామా అర్థంలో రేవంత్ వెల్లడి



**హైదరాబాద్, ప్రజానావ:** ఇకపై తెలంగాణను 'ఫ్యూచర్ స్టేట్' అనే ట్యాగ్ లైన్‌తో పిలుద్దామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్ పునర్నిర్మాణంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో సిటీ వంటి ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులతో ఫ్యూచర్ స్టేట్‌కు తెలంగాణ పర్యాయ పదంగా నిలుస్తుందని చెప్పారు. అమెరికా పర్యటనలో ఉన్న సీఎం.. కాలిఫోర్నియాలో ఇండియన్ కాన్సులేట్ జనరల్ నిర్వహించిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నారు. టెక్ యూనికార్న్ సీఈవోలను ఉద్దేశించి రేవంత్‌రెడ్డి మాట్లాడారు. ఐటీ యూనికార్న్ ప్రతినిధులను తెలంగాణకు ఆహ్వానించారు. అందరం కలిసికట్టుగా సరికొత్త భవిష్యత్తును తీర్చదిద్దుకుందామని సీఎం పిలుపునిచ్చారు. ఈ క్రమంలోనే తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొత్త బ్రాండ్ తీసుకొచ్చారు. ఇకపై తెలంగాణను తెలంగాణ.. ది ఫ్యూచర్ స్టేట్‌గా పిలవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కొత్త నినాదాన్ని వీలైనంత త్వరగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఇకపై రాష్ట్రానికి ఇదే ట్యాగ్‌లైన్‌గా నిలవనుందన్నారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక ముందడుగు వేశారు. రాష్ట్రానికి పరిశ్రమలు తీసురావడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటిస్తున్న ఆయన...తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచవ్యాప్తంగా అందరూ త్వరగా గుర్తుంచుకునేలా ట్యాగ్‌లైన్ సూచించారు. ఇకపై తెలంగాణను తెలంగాణ.. దిఫ్యూచర్ స్టేట్ గా పిలవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. హైదరాబాద్‌లో నాల్గో నగరంలో నిర్మిస్తున్నామని ఇందులో భాగంగా ప్రభుత్వం చేపడుతున్న అర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్, నెట్ జీరో లాంటి ప్రాజెక్ట్‌లతో తెలంగాణ రాష్ట్రం భవిష్యత్ పూర్తిగా మారనుందన్న ఆయన... అందుకే దీన్ని ది ఫ్యూచర్ స్టేట్‌గా నామకరణం చేశామన్నారు. మెట్రోసిటీగా ఎదిగిన హైదరాబాద్‌ను మరింత విస్తరిస్తున్నామని...కొత్తగా మరో మహానగరమే నిర్మిస్తున్నామని చెప్పిన సీఎం రేవంత్‌రెడ్డి.... పెట్టుబడులు పెట్టేందుకు తరలిరావాని కోరారు. అమెరికాలో ఏ నగరానికి ఆనగరం ప్రత్యేకమేనని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. అమెరికా పర్యటనలో వివిధ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు ప్రతి రాష్ట్రానికి దాని గుర్తింపు తెలియజేసేలా ఓ సరికొత్త ట్యాగ్ లైన్ ఉండడాన్ని సీఎం రేవంత్ గమనించారు. అవుటాఫ్ మెనీ.. వన్ అనేది న్యూయార్క్ నినాదం కాగా... టెక్సాస్‌ను లోన్ స్టార్ స్టేట్ అని పిలుస్తారని తెలుసుకున్నారు. అలాగే కాలిఫోర్నియాకు యురేకా అనే ట్యాగ్‌లైన్ ఉండడాన్ని గమనించారు. ఇదంతా ఎందుకు అని అక్కడి వారిని సంప్రదించగా....ఇదే తమ బ్రాండ్ నినాదమని చెప్పారు. ప్రజలకు బాగా గుర్తుండిపోవాలన్నా...నిత్యం తమలో స్ఫూర్తి నింపేలా ఆయా రాష్ట్రాలకు ట్యాగ్‌లైన్లు పెట్టుకుంటారని తెలిసింది. అక్కడి ప్రజలకు ఎక్కువ ఆ రాష్ట్రం పేరు కన్నా...ట్యాగ్‌లైన్లే గుర్తుంటాయని చెప్పారు. దీంతో అప్పటికప్పుడు సీఎం రేవంత్‌రెడ్డి ఓ నిర్ణయం తీసుకున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ...ది ఫ్యూచర్ స్టేట్ అంటూ నామకరణం చేశారు. ఇకపై రాష్ట్రాన్ని అందరూ ఇలాగే పిలవాలని పిలుపునిచ్చారు. ఫ్యూచర్ స్టేట్‌లో పెట్టుబడులు పెడితే మీ ఫ్యూచర్‌కు ఢోకా ఉండదని పారిశ్రామికవేత్తలకు పిలుపునిచ్చారు. రానున్నది అంతా ఏఐ టెక్నాలజీ కావడంతో సీఎం రేవంత్‌రెడ్డి బృందం ఆ తరహా పరిశ్రమలను హైదరాబాద్ తీసుకొచ్చేందుకు శత విధాల ప్రయత్నాలు చేస్తోంది. ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ స్వర్గధామమని మంత్రి శ్రీధర్‌బాబు సూచించారు. తెలంగాణ ప్రభుత్వం సైతం పెట్టుబడులకు అనుకూలమైన విధానాలను అనుసరిస్తుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యూనికార్న్ కంపెనీల వ్యవస్థాపకులు హైదరాబాద్ వచ్చి అక్కడి పరిస్థితులను చూసి పెట్టుబడులు పెట్టాలని కోరారు. ప్రభుత్వం తరఫున అన్ని అనుమతులు, సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి శీధర్‌బాబు హామీ ఇచ్చారు. ప్రపంచ టెక్ పరిశ్రమలకు తెలంగాణలో అనుకూలమైన వాతావరణం ఉందన్నారు.

# ప్రజల భద్రత, రక్షణకు అధిక ప్రాధాన్యం

• బంగ్లాదేశ్ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా
• తెలంగాణ డీజీపీ జితేందర్



**హైదరాబాద్, ప్రజానావ:** ప్రజల భద్రత, రక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలంగాణ డీజీపీ జితేందర్ అన్నారు. రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో, డేటా సెక్యూరిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'హ్యాకథాన్-2024' కార్యక్రమాన్ని డీజీపీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. 'ప్రస్తుతం డిజిటల్ సైబర్ సెక్యూరిటీ ప్రధానమైనదిగా మారింది. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఏర్పాటైనప్పటి నుంచి చాలా కేసులను ఛేదించాం. సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు తిరిగి నగదు చెల్లింపులు చేశాం. గత ఏడాదిలో సైబర్ క్రైమ్ వల్ల డబ్బు కోల్పోయిన బాధితులకు రూ.150 కోట్లను సైబర్ సెక్యూరిటీ బ్యూరో ద్వారా తిరిగి అందజేశాం. ఈ హ్యాకథాన్‌లో దేశ విదేశాల నుంచి సుమారు 10వేల మంది పాల్గొనడం సంతోషంగా ఉంది. భవిష్యత్‌లోనూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తాం' అని డీజీపీ చెప్పారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్ శిఖా గోయల్, ఇతర అధికారులు పాల్గొన్నారు. బంగ్లాదేశ్‌లో ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో హైదరాబాద్‌లో నిఘా పెట్టామని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. నగరానికి అక్రమంగా వస్తే చర్యలు తీసుకుంటామని చెప్పారు. హైదరాబాద్‌లో మీడియాతో ఆయన మాట్లాడారు. నగరంలోని బంగ్లాదేశీయులపై నిఘా ఉంచామని.. కేంద్ర నిఘా వర్గాల హెచ్చరికల ప్రకారం చర్యలు చేపడతామన్నారు. ఎలాంటి పరిణామాలనైనా ఎదుర్కొనేందుకు తెలంగాణ పోలీసు శాఖ సిద్ధంగా ఉందని డీజీపీ చెప్పారు.



# జయబచ్చన్‌కు మళ్లీ కోపం వచ్చింది

• జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం
• రాజ్యసబ ఛైర్మన్ తీరుకు నిరసనగా వాకౌట్

**న్యూఢిల్లీ, ఆగస్ట్ 9 :** రాజ్యసభ ఎంపీ, సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలు జయా బచ్చన్ మరోమారు కోపానికి వచ్చారు. తన పేరును పదేపదే జయా అమితాబ్ బచ్చన్‌గా పిలవడంపై అభ్యంతరం తెలిపారు. మహిళలకు సొంతంగా పేర్లు ఉండవా అంటూ ప్రశ్నించారు. ఆమెకు కాంగ్రెస్ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ మద్దతుగా నిలిచారు. మరోసారి జయా బచ్చన్ పేరును జయా అమితాబ్ బచ్చన్‌గా రాజ్యసభ ఛైర్మన్ జగదీప్ ధన్‌ఖడ్ సంబోధించడంపై ఆమె తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. దీనిపై దన్‌ఖడ్ ఆగ్రహం వ్యక్తంచేస్తూ..నాకు పాఠాలు చెప్పొద్దు అని తీవ్రంగా స్పందించారు. దాంతో ఛైర్మన్ క్షమాపణ చెప్పాలని ఆమె డిమాండ్ చేయడంతో సభలో గందరగోళ వాతావరణం ఏర్పడింది. ఛైర్మన్ వైఖరిని నిరసిస్తూ విపక్షాలు వాకౌట్ చేశాయి. దీనిపై జయ మీడియాతో మాట్లాడారు. ఛైర్మన్ ఉపయోగించిన స్వరాన్ని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నా. మేం పాఠశాల విద్యార్థులం కాదు. మాలో కొందరు సీనియర్ సిటిజెన్లు కూడా ఉన్నారు. ప్రతిపక్ష నేత మాట్లాడేందుకు నిల్చున్న సమయంలో ఆయన మాట తీరు బాధించింది. మైక్ కట్ చేశారు. అలా ఎలా ప్రవర్తిస్తారు? మీరు సెలబ్రిటీ అయితే ఏంటి నేను పట్టించుకోనంటూ తీవ్ర పదజాలం వాడుతుంటారు. ఆయన పట్టించుకోవాలని నేను అడగడం లేదు. ఐదోసారి నేను రాజ్యసభకు ప్రాతినిధ్యం వహిస్తున్నా. నాకు తెలీదా ఏం మాట్లాడాలో..? ఇలాంటి ప్రవర్తన గతంలో ఎన్నడూ చూడలేదు. దీనిపై క్షమాపణలు చెప్పాలి' అని ఆమె డిమాండ్ చేశారు. ఆ సమయంలో ఆమె వెంట సోనియా గాంధీ కూడా ఉన్నారు. ఇటీవల రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణసింగ్.. జయా అమితాబ్ బచ్చన్ మాట్లాడాలంటూ ఆహ్వానించారు. దీనిపై జయాబచ్చన్ అభ్యంతరం వ్యక్తంచేశారు. 'జయా బచ్చన్ అంటే సరిపోతుంది' అంటూ పేర్కొన్నారు. 'రికార్డుల్లో మీ పూర్తి పేరు ఇలానే ఉంది' అంటూ చెప్పగా.. 'మహిళలకు స్వతహాగా గుర్తింపు లేదా' అంటూ ఆ రోజు ఒకింత అసహనం వ్యక్తం చేశారు.



# ఘనంగా ఆదివాసీ దినోత్సవం


• ఆదివాసీలది ప్రాచీన సంస్కృతి
• దీని పరిరక్షణకు ప్రభుత్వం కృషి
• స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ వెల్లడి

**హైదరాబాద్, ప్రజానావ:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజన సంక్షేమ శాఖ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం ఘనంగా వేడుకలను నిర్వహించింది. హైదరా బాదులోని బంజారాహిల్స్ లో ఉన్న కుమ్రం భీమ్ ఆదివాసి భవన్ లో జరిగిన ఈ వేడుకలలో ముఖ్య అతిథులుగా శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్,ంచాయితీరాజ్ శాఖామాత్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొన్నారు. కార్యక్రమంలో శాసనసభ స్పీకర్ మాట్లాడుతూ రాష్ట్రంలో నివసిస్తున్న ఆదివాసులది ప్రత్యేకమైన సంస్కృతి అని, ఈ సంస్కృతి పరిరక్షణకు ప్రస్తుత ప్రభుత్వం నిబద్ధతతో పనిచేస్తున్నదని కొనియాడారు. సీతక్క మాట్లాడుతూ 'ఆదివాసీ సంస్కృతి ప్రత్యేకమైనది, ప్రాచీనమైనది, శాస్త్రీయ మైనదని, ఒకప్పుడు ధనికులు చీదరించుకున్న ఆదివాసీ సంస్కృతే ఇప్పుడు శాస్త్రీయమైనదని, ఆరోగ్యకరమైనదని పాటిస్తున్నారు. ఉదాహరణగా ఇప్ప పువ్వులను తీసుకుంటే... ఇప్ప పువ్వు, కాయల నుంచి ఎన్నో రకాల ఆహార పదార్థాలు, నూనెలు, చివరికి కల్లును కూడా ఆదివాసీలు తయారు చేసుకుంటారు. కాబట్టి ఇప్ప పువ్వుల చెట్టు వంటి ఎన్నో రకాల చెట్లను ఆదివాసీలు కొట్టక అటవీ సంరక్షణ చేస్తుంటారు. ఇలాంటి ఆదివాసీ జీవనమే నాగరిక ప్రజలకు కూడా ఆదర్శం, ఆచరణీయం' అన్నారు. వేడుకలలో భాగంగా రాష్ట్రంలోని ప్రధాన తెగలకు చెందిన ఆదివాసీ కళాకారులు తమ ఆటపాటలతో అతిథులను ఆహ్వానం పలికారు. అనంతరం అతిథులు సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద, కుమ్రం భీమ్, రాంజీ గోండ్ విగ్రహాల వద్ద పూజలు చేశారు. ఆ తరువాత ఆదివాసీ భవన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ ఉత్పత్తులు, హస్తకళలను తిలకించి కొన్ని కళాఖండాలను కొనుగోలు చేశారు. కార్యక్రమాలలో భాగంగా అత్యుత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థినీ విద్యార్థులు, ఆటగాళ్లు, కుటీర పరిశ్రమల బృందాలను అతిథులు సన్మానించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జాటోత్ రాంచందర్ నాయక్, మురళీ నాయక్ భూక్యా (మహబూబాబాద్), బెల్లయ్య నాయక్, ట్రైకార్ ఛైర్మన్, డా ఎ.శరత్, గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కె. సీతాలక్ష్మి, సెక్రటరీ, గురుకులం, ఇతర ఉన్నతాధికారులు, ప్రభుత్వ ప్రతినిధులు, కుల పెద్దలు, మేడారం జాతర పూజార్ల సంఘం అధ్యక్షులు దిద్దబోయిన జగ్గారావు బృందం పాల్గొన్నారు. అతిథులకు ఆదివాసీ వంట కాలతో విందు భోజనం ఏర్పాటు చేశారు.

# నచ్చిన దుస్తులు ధరించే అవకాశం ఉండాలి

కాలేజీ క్యాంపస్‌లో హిజాబ్, బుర్ఖా, నిఖాబ్ నిషేధం సరికాదు

చెంబూరు కళాశాల ఉత్తర్వులపై స్టే విధించిన సుప్రీం



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 9 :** కాలేజీ క్యాంపస్‌లో హిజాబ్, బుర్ఖా, నిఖాబ్ ధరించకూడదంటూ చెంబూరు కళాశాల జారీ చేసిన సర్క్యులర్‌పై సర్వోన్నత న్యాయస్థానం శుక్రవారం స్టే విధించింది. ముంబయిలోని ఎన్‌జి ఆచార్య, డికె మరాఠే కాలేజీకి చెందిన ముస్లిం విద్యార్థినులు దాఖలు చేసిన పటిషన్‌పై శుక్రవారం విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా కళాశాల విధించిన షరతులపై జస్టిస్ సంజీవ్‌ఖన్నా, సంజరుకుమార్ ధర్మాసనం ఆశ్చర్యం వ్యక్తం చేసింది. కాలేజీ యాజమాన్యం వాదనలపై జస్టిస్ సంజీవ్‌ఖన్నా ప్రశ్నలు లేవనెత్తారు. విద్యార్థుల పేర్లు మతాన్ని బహిర్గతం చేయడం లేదా నెంబర్స్ ద్వారా వారిని గుర్తించమని అడుగుతారా? అంటూ జస్టిస్ సంజరుకు మార్ ప్రశ్నించారు. కాలేజీ తరపు సీనియర్ న్యాయవాది మాధవి దివాన్ వాదనలు వినిపిస్తూ ఇది ప్రైవేట్ సంస్థ అని చెప్పగా.. కాలేజీ ఎప్పటి నుంచి పని చేస్తుందని జస్టిస్ సంజరుకుమార్ ప్రశ్నించారు. 2008 నుంచి కళాశాల ఉనికిలో ఉందని చెప్పగా.. ఇన్నాళ్లు మీరు ఎందుకు సూచనలు చేయలేదు? మతాన్ని అకస్మాత్తుగా గుర్తించారా? ఏళ్ల తర్వాత ఇలాంటి సూచనలు చేయడం దురదృష్టకరమని.. తిలకం ధరించిన వారిని సైతం అనుమతించబోమని చెబుతారా? అంటూ జస్టిస్ ఖన్నా న్యాయవాదిని ప్రశ్నించారు. కాగా, 441 మంది ముస్లిం విద్యార్థులు కళాశాలకు సంతోషంగా హాజరవుతు న్నారని.. కొందరు మాత్రమే అభ్యంతరం వ్యక్తం చేశారని తెలిపారు. అయితే నచ్చిన దుస్తులు ధరించేందుకు విద్యార్థులకు అవకాశం ఉండాలని న్యాయస్థానం తెలిపింది. ఈ విషయంలో స్పందన చెప్పాలని ముంబయి ఎడ్యుకేషన్ సొసైటీని సుప్రీంకోర్టు కోరింది. ఈమేరకు కళాశాలకు నోటీసులు జారీ చేసింది. కేసు విచారణను నవంబర్‌కి వాయిదా వేసింది. స్టే ఆర్డర్‌ను ఎవరూ దుర్వినియోగం చేయొద్దని బెంచ్ స్పష్టం చేసింది. ఆర్డర్‌లో సవరణలు కోరేందుకు కళాశాల అధికారులకు అనుమతి ఇచ్చింది.

# వేములవాడ పట్టణ అభివృద్ధికి మరింత కృషి చేస్తా

- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- పలు అభివృద్ధి పనులకు భూమి పూజ
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

**వేములవాడ, ప్రజానావ:** వేములవాడ పట్టణాన్ని మరింత అభివృద్ధి చెందేలా కృషి చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వీటిడీఏ ( వేములవాడ టెంపుల్ డెవలప్మెంట్ అథారిటీ) నిధులు రూ. 30 లక్షలతో రాజరాజేశ్వర స్వామి దేవాలయం సమీపంలోని అంబేద్కర్ చౌరస్తా నూతనంగా తీర్చిదిద్దే పనులకు, వేములవాడ లోని మురుగు నీరు రాజన్న ఆలయ గుడి చెరువులో కలవకుండా వేములవాడ మున్సిపల్ నిధులు రూ. 3 కోట్లతో నిర్మాణానికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, మున్సిపల్ ఛైర్పర్సన్ రామతీర్థపు మాధవి తో కలిసి భూమి పూజ చేశారు. అనంతరం వీటిడీఏ నిధులు రూ. 2 కోట్లతో వేములవాడ ఎంపీడీఓ కార్యాలయం ఆవరణలోహెకరం విస్తీర్ణంలో పార్క్, ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఫౌంటెన్ ను నిర్మించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ప్రారంభించారు.హెఅనంతరం ఆయన మాట్లాడారు. రాజన్న ఆలయ సమీపంలో ఉన్న అంబేద్కర్ కూడలి వద్ద ఏర్పాటు ఒక ఫౌంటెన్ ఏర్పాటు చేసి ఆహ్లాదకరమైన



వాతావరణం ఉండేలా ఒక మినీ పార్కు లాగా ఏర్పాటు చేస్తామని వివరించారు. గుడి చెరువులో కలుస్తున్న మురుగు నీరు పట్టణ అవతలి వైపు నుండి తీసుకుపోవడానికి రూ.3కోట్లతో నేడు భూమి పూజ చేసుకోవడం జరిగిందని పేర్కొన్నారు.


**రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులు..**

మొదటి ప్రాధాన్యతలో ఆలయ విస్తరణ చేపడతామని, ఇటీవలే రాజన్న ఆలయానికి 50 కోట్ల నిధులను కేటాయించామని చెప్పారు. రాజన్న ఆలయ అభివృద్ధిపై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించాం. వీలైనంత త్వరలో పనులు ప్రారంభిస్తామని ప్రకటించారు. గతంలో నేను శృంగేరి పీఠం ని దర్శించుకున్న సమయాన రాజన్న ఆలయ అభివృద్ధిపై వారితో చర్చించానని గుర్తు చేశారు. ఈ సందర్భంగా పార్క్ లో ఏర్పాటు చేసిన ఆట బొమ్మలు, పరికరాలు ప్రభుత్వ విప్, కలెక్టర్ అందరితో కలిసి పరిశీలించారు. పార్క్ ఆవరణలో ఆధునిక టెక్నాలజీతో టాయిలెట్స్ పురుషులు, మహిళల కోసం రెండు వేరువేరుగా నిర్మించాలని, దివ్యాంగుల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, స్నాక్స్ కోసం స్టాల్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వ విప్ సూచించారు. పట్టణంలోని చిన్నారులకు మార్నింగ్, ఈవినింగ్ వాకర్స్ కు ఎంత ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమాల్లోహెవేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, మున్సిపల్ వైస్ చైర్మన్హెబింగి మహేశ్, పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్ రావు, కమిషనర్ అన్వేష్, వీటీడీఏ సెక్రటరీ అన్సారీ,హెతహసీల్దార్ అర్బన్ మహేశ్ కుమార్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.





ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పుట్టినరోజున సందర్భంగా జూబ్లీహిల్స్ డివిజన్ సీనియర్ నాయకులు నగేశ్, సాగర్, అబ్దుల్ గనీ శుక్రవారం ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుట్టినరోజు శుభాకాంక్షలు చెప్పారు. రానున్న రోజుల్లో ఎమ్మెల్యే దానం నాగేందర్ మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.
– ఖైరతాబాద్, ప్రజానావ



## పేదల వైద్య సేవలకు సహకారం

**సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు గౌడ్**

**సికింద్రాబాద్, ప్రజానావ:** నిరుపేదలకు వైద్య సేవలను అందించేందుకు నిరంతరం శ్రమిస్తున్నామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. అడ్డగుట్టలోని లోహియా నగర్‌కు చెందిన క్రీడాకారుడు మణికంట అనారోగ్యంతో సతమతమవుతోండగా, ఆయన కలికి శస్త్ర చికిత్స నిమిత్తమై రూ.75 వేల మేరకు విలువ చేసే ఎల్ఓసీ పత్రాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి సమకూర్చి శుక్రవారం తన కార్యాలయంలో అందించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఎమ్మెల్సీ ప్రొద్దుటూరి రమేశ్‌తో పాటు బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు. పేద ప్రజలకు పద్మారావు గౌడ్ చేస్తున్న సేవలను ఈ సందర్భంగా ఎమ్మెల్సీ రమేశ్ కొనియాడారు.

## చందుర్తిలో ఘనంగా నాగుల పంచమి



**చందుర్తి, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం లింగంపేట గ్రామంలోని మహోదయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శ్రావణమాసం మొదటి శుక్రవారం పురస్కరించుకొని నాగపంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో ఉన్న పుట్టని పూలతో పూజించి పసుపు, కుంకుమలు చల్లి విద్యార్థులు, ఉపాధ్యాయులు పాలు పోసి మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఏనుగుల కృష్ణ, ఉపాధ్యాయులు ఏనుగుల రేణుక, మెంగలి కవిత, కముటం స్వప్న, ఫాహిమా, సౌమ్య, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.



## సభ్యత్వ నమోదు

**చందుర్తి, ప్రజానావ:** పీఆర్టీయూ తెలంగాణ శాఖ ఆదేశానుసారం రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడ్ల కిషన్ ముఖ్య అతిథిగా చందుర్తి మండల శాఖ సభ్యత్వ నమోదును మండలంలో శుక్రవారం ప్రారంభించారు. మూడపల్లి, నర్సింగాపూర్, మరిగడ్డ, చందుర్తి, జోగాపూర్, సనుగుల,అశి రెడ్డి పల్లె, తిమ్మాపూర్ తదితర గ్రామాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేయించారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ త్వరలోనే రాష్ట్ర శాఖ ఏకీకృత సర్వీసులను సాధించి అర్హులైన ఉపాధ్యాయులకు ఎంఈఓ, డిప్యూటీ ఈవో ప్రమోషన్లు ఇప్పించడానికి సిద్ధంగా ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలకు ఉచిత విద్యుత్ ఇవ్వడంతో పాటు షెడ్యూల్ ప్రకారం ఎటువంటి ఆటంకం లేకుండా ప్రమోషన్లు, బదిలీలు జరిపినందుకుగా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ, అధ్యక్షులు పుప్పాల శ్రీనివాస్ చారి, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు మాడిశెట్టి మహేశ్, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
- మారుపాకలో వన మహోత్సవం

**వేములవాడ, ప్రజానావ:** ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి.. సంరక్షించాలని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్వచ్ఛదనం.. పచ్చదనంలో భాగంగా ఆఖరి రోజు వన మహోత్సవాన్ని వేములవాడ అర్బన్ మండలం మారుపాక లో నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, డీఎఫ్ఓ బాలమణి హాజరై మొక్కలు నాటారు. అనంతరం ప్రభుత్వ విప్ మాట్లాడారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు, స్వచ్ఛదనం.. పచ్చదనం పెంపునకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా కార్యక్రమాన్ని మొదలు పెట్టిందని గుర్తు చేశారు. ఇందులో భాగంగా జిల్లాలోని మొత్తం 255 గ్రామాలు, 2 మున్సిపాలిటీల్లో పరిసరాల పరిశుభ్రత కార్యక్రమాలు, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు. గ్రామాలు, పట్టణాల్లో నాటిన మొక్కలు సంరక్షించాలని, పచ్చదనం తోనే ఆక్సిజన్ స్థాయి పెరుగుతుందని వివరించారు. ప్రతి ఇంటి పరిసరాలు స్వచ్ఛంగా.. పచ్చగా ఉండాలని ఆకాంక్షించారు. స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని జిల్లా లో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా నేతృత్వంలో విజయవంతంగా పూర్తి చేశారని పేర్కొన్నారు. దీనికి సహకరించిన అన్ని శాఖల అధికారులకు అభినందనలు తెలియజేశారు. వన మహోత్సవంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా మొత్తం 2750 మొక్కలు నాటారు. ఈ కార్యక్రమాల్లో వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, డీఎంహెచ్ఓ వసంత రావు, వేములవాడ అర్బన్ తహసీల్దార్ మహేశ్ కుమార్, ఎంపీడీఓ రాజీవ్ మల్హోత్రా, స్థానిక ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## వేంకటేశ్వర స్వామి ఆలయంలో కుంకుమ పూజ

**చందుర్తి, ప్రజానావ:** చందుర్తి మండలం మల్యాల గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణమాసం మొదటి శుక్రవారం సందర్భంగా ఆలయంలో శ్రీ లక్ష్మీ దేవి అమ్మవారికి కుంకుమ పూజ కార్యక్రమం ఆలయ అర్చకులు కందాలై రాకేశ్ కుమార్ చారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శ్రావణమాసంలో ప్రతి శుక్రవారం ఆలయంలో కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ నెల 16 రెండో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం సందర్భంగా ఆలయంలో ఉదయం 10 గంటలకు వరలక్ష్మి వ్రతం, కుంకుమ పూజ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.





# వీధి కుక్కల హల్‌చల్

- నలుగురు చిన్నారులపై దాడి
- రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేటలో ఘటన

**ఎల్లారెడ్డిపేట, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ఎల్లారెడ్డి పేట మండల కేంద్రంలో నలుగురు చిన్నారులు ప్రీతిష, వర్షిత్, వరుణతేజ, సహస్ర అనే చిన్నారులు ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు ఒక్కసారిగా దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. వెంటనే కుటుంబ సభ్యులు గమనించి కరీంనగర్ హాస్పిటల్‌లో చేర్పించారు. కాగా, వీధికుక్కల నుంచి రక్షణకు చేపట్టాల్సిన చర్యలపై హైకోర్టు ప్రభుత్వానికి మొట్టికాయలు వేసినా ప్రభుత్వం పట్టించుకున్నట్లు కనిపించడం లేదు. అధికారులు, ప్రజాప్రతి నిధులుకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పట్టించు కోవడంలేదని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తు న్నారు. కుక్కల బెడద ఎక్కువ అవుతుండడంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. వీధి కుక్కల బెడద నుంచి తమను రక్షించాలని కోరుతున్నారు.

# ప్రేమ పేరుతో వేధింపులు

- నాలుగో అంతస్తు నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న బీ ఫార్మసీ విద్యార్థిని
- సంగారెడ్డి జిల్లా గుమ్మడిదలలో ఘటన
- నిందితులను ఉరి తీయాలంటూ బంధువుల ఆందోళన

**సంగారెడ్డి, ప్రజానావ:** యువకుడి వేధింపులు తాళలేక యువతి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం దోమడుగు గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దోమడుగు గ్రామానికి చెందిన తేజేశ్వని బీఫార్మసీ చదువుతోంది. తనను ప్రేమించాలంటూ అదే గ్రామానికి చెందిన యువకుడు అతని స్నేహితులతో కలిసి తరచూ విద్యార్థినినీ, ఆమె తల్లిని బెదిరింపులకు గురి చేస్తున్నారు. దీనిపై పెద్దలు జోక్యం చేసుకుని పంచాయితీ పెట్టినా వేధింపులు ఆగలేదు. దీంతో ఏమీ తోచని పరిస్థితుల్లో ఆ యువతి తాను ఉంటున్న భవనం నాలుగో అంతస్తు పైనుంచి కిందకు దూకి ఆత్మహత్య చేసుకుంది. వెంటనే కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వారు యువతిని ఆసుపత్రికి తరలించే ప్రయత్నం చేయగా మార్గమధ్యంలో తేజేశ్వని మృతిచెందింది. ఆత్మహత్యకు గ్రామంలోని గంజాయ్ బ్యాచ్ కారణమంటూ బంధువులు ఆందోళనకు దిగారు. నిందితులను ఉరి తీయాలంటూ డిమాండ్ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.





# గంజాయి తరలిస్తున్న ఇద్దరికి రిమాండ్

## నిందుతుల వద్ద 3 కిలోల గంజాయి, రెండు మొబైల్స్ స్వాధీనం

**సిరిసిల్ల, ప్రజానావ:** అక్రమంగా గంజాయి తరలిస్తున్న ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. వీరి వద్ద నుంచి మూడు కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. శుక్రవారం సిరిసిల్ల జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎస్పీ వివరాలు వెల్లడించారు. తంగళ్లపల్లి మండలానికి చెందిన క్రాంతి అనే వ్యక్తి వివిధ ప్రాంతాల నుంచి అక్రమంగా గంజాయి తెప్పించుకొని ఎక్కువ మొత్తంలో అమ్మి సొమ్ము చేసుకునే వాడు. అందులో భాగంగా ఆదిలాబాద్ జిల్లా గాదిగూడ మండలం రూపవాడ గ్రామనికి చెందిన మాడవి దిగంబర్, తురాామ్ అమృత్ రావులు అక్రమంగా గంజాయి తీసుకొని శుక్రవారం క్రాంతికి విక్రయించడానికి తంగళ్లపల్లి గ్రామ శివారులోని అంబా టెంపుల్ వద్దకు వస్తున్నారనే సమాచారం అందింది. తంగళ్లపల్లి ఎస్సై సుధాకర్, పోలీస్ సిబ్బంది అక్కడికి వెళ్లి అనుమానాస్పదంగా ఉన్న ఇద్దరు వ్యక్తులు కనిపించగా, వారిని అదుపులోకి తీసుకొని తనిఖీ చేశారు. వీరి వద్ద నుంచి మూడు కిలోల గంజాయి, రెండు మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని వారిని అరెస్టు చేసి విచారించగా, తంగళ్లపల్లి మండలనికి చెందిన క్రాంతికి అమ్మేందుకు వచ్చామని, గతంలో కూడా మా ద్వారా గంజాయి తెప్పించుకున్నాడని తెలిపారు. మాధవి దిగంబర్, తురమ్ అమృత్ రావు లను రిమాండ్ కి తరలించడం జరిగిందన్నారు. పరారీలో ఉన్న క్రాంతిని త్వరలో పట్టుకుంటమని ఎస్పీ తెలిపారు. జిల్లాలో గంజాయి నిర్మూలనకు పటిష్ట చర్యలు తీసుకోవడం జరుగుతుందని, గంజాయి కొన్నా, సేవించిన కఠిన చర్యలు తప్పవని ఎస్పీ హెచ్చరించారు. ఈ సమావేశంలో డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐలు మొగిలి, ఎస్ఐ సుధాకర్, సిబ్బంది పాల్గొన్నారు.




# సిరిసిల్ల అభివృద్ధి, నేతన్నల సంక్షేమంపై చర్చకు సిద్ధమా?

## బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హరీశ్

**సిరిసిల్ల, ప్రజానావ:** పదేళ్ల కాలంలో కేటీఆర్ సిరిసిల్లలో చేసిన అభివృద్ధి, నేతన్నల సంక్షేమం కోసం చేసిన అభివృద్ధిపై సిరిసిల్లలోని నేతన్న చౌక్ వద్ద బహిరంగ చర్చకు సిద్ధమా అని బీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సబ్బని హరీశ్ కాంగ్రెస్ నాయకులకు సవాల్ విసిరారు. శుక్రవారం సిరిసిల్ల ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 కంటే ముందు సంక్షోభంలో ఉన్న వస్త్ర పరిశ్రమను ఆదుకోవాలని, సిరిసిల్ల నేత కార్మికుల వలసలు ఆపాలని, నేతన్నల కుటుంబాల్లో సంతోషాన్ని నింపాలని తీసుకొచ్చిన పథకమే బతుకమ్మ చీరల పథకమన్నారు. చాలీచాలని జీతంతో జీవితం సాగిస్తున్న నేత కార్మికులకు బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకువచ్చిన బతుకమ్మ చీరల పథకంతో నేడు నెలకు రూ.20 వేల నుంచి 25 వేల వేతనం పొందుతున్నారని పేర్కొన్నారు. కార్మికులకు లబ్ధి కలిగేలా యారన్ మీద 10శాతం సబ్సిడీ ఇచ్చి, అది కార్మికుల ఖాతాల్లోకి నేరుగా వెళ్లే విధంగా చేసి కార్మికుల బతుకుల్లో వెలుగులను నింపిన వ్యక్తి కేటీఆర్ అని అన్నారు. పదేళ్లల్లో 14 మంది నేత కార్మికులు చనిపోతే, ఒక్కో కుటుంబానికి రూ.5 లక్షల పరిహారం అందించారని గుర్తుచేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్న పదేళ్లు బతుకమ్మ చీరల ఆర్డర్ల కింద దాదాపు రూ.3వేల కోట్లు సిరిసిల్లకి మంజూరు చేసిందని, నేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేసిన కేటీఆర్ పై ఎవరు పడితే వారు ఇష్టమున్నట్టు మాట్లాడితే చూస్తూఊరుకునేది లేదని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 8 నెలల్లోనే 12మంది నేత కార్మికులు పనిలేక ఆత్మహత్య చేసుకున్నారని, దీనికి కాంగ్రెస్ పార్టీ నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ కే బాబాచారి, కట్ల రోహిత్, గజబిన్కార్ చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతల స్వీకరణ

**వేములవాడ, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ పెంచలయ్య వేములవాడ ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జి సూపరింటెండెంట్ డా. సంతోష్ చారి డా. పెంచలయ్యకు బాధ్యతలు అప్పగించారు. ఆసుపత్రి సూపరింటెండెంట్‌గా బాధ్యతలు స్వీకరించిన పెంచలయ్యను జిల్లా వైద్యాధికారి వసంతరావు, వైద్యులు సంతోష్ చారి, అనిల్ కుమార్, కార్యాలయ పర్యవేక్షకుడు నాగరాజులు పూలమొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



# పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**సిరిసిల్ల, ప్రజానావ:** పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యమని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శుక్రవారం ఆయన సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్‌ను సందర్శించి, స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో భాగంగా మొక్కను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉంటేనే ప్రజలకు సమర్థవంతమైన సేవలను అందించగలమన్నారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, స్టేషన్ లో పకడ్బందీగా ఫైఎస్ అమలు చేయాలని అధికారులకు సూచించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. అనంతరం పట్టణ పోలీస్ స్టేషన్ తనిఖీ చేసి స్టేషన్ పరిసరాల్లో నమోదవుతున్న కేసుల వివరాలు, నమోదైన పలు కేసులు రికార్డులు, స్టేషన్ రికార్డులను తనిఖీ చేశారు. కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహిస్తే సహించేది లేదని, ప్రజా ఫిర్యాదుల్లో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల ఫిర్యాదుపై తక్షణమే స్పందించాలని సూచించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను ప్రతిరోజూ తనిఖీ చేయాలని, రోజు ఎన్ని బ్లూ కోల్ట్స్, పెట్రో కార్స్ విధులు నడుస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్ రెడ్డి, సీఐ కృష్ణ, ఎస్ఐ లు శ్రీనివాస్ సిబ్బంది ఉన్నారు.



# ఘనంగా నాగుల చవితి

**వేములవాడ, ప్రజానావ:** నాగుల చవితి పర్వది నాన్ని పురస్కరించుకుని శుక్రవారం మాన్నెగూడెం గ్రామంలోని ప్రాచీన నాగదేవతల ఆలయంలోని నాగదేవత ప్రతిమలు, పుట్టల వద్ద మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. నాగదేవతల ప్రతిమలు, పుట్టల వద్ద చలిపిండి, నూగు పిండి, మొలక సొద్దలు, పెస రపప్పు, పాలు తదితరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం నాగదేవత దర్శనం కోసం బారులు తీరారు. శ్రావణ పంచమి రోజున నాగ దేవతకు పూజలు చేయడం ఆనవాయితీగా వస్తోంది.



వేములవాడ పట్టణంలో నాగుల పంచమిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భీమేశ్వర స్వామి ఆలయంలో నాగ దేవతలకు పుట్టలో పాలు పోశారు. పాడి పంటలు బాగా పండాలని, తమను చల్లంగా చూడాలని పూజలు నిర్వహించారు.
– వేములవాడ, ప్రజానావ




# ఘనంగా సన్మానం

**ముస్తాబాద్, ప్రజానావ:** రాజన్న సిరిసిల్ల జిల్లా చీకోడ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ యూత్ మండల నాయకులు గున్నాల రాజ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కేటీఆర్ సేన ముస్తాబాద్ మండల అధ్యక్షుడిగా నూతనంగా నియమితులైన గూడూరు గ్రామానికి చెందిన వంగూరి దిలీప్‌ని శుక్రవారం సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కేటీఆర్ సేన రాష్ట్ర అధ్యక్షుడు మెంగని మనోహర్ , ప్రధాన కార్యదర్శి శీలం స్వామి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో చీకోడ్ గ్రామ శాఖ అధ్యక్షుడు బనుక నాగరాజు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పు లక్ష్మణ్ , ఎండీ జహంగీర్, ముస్తాబాద్ టౌన్ యూత్ అధ్యక్షుడు యాదగిరి, గ్రామ యూత్ అధ్యక్షుడు పిట్ల ఎల్లం, గున్నాల గణేశ్ గౌడ్, ఆశ సురేశ్, యూత్ నాయకులు నరేశ్, షరీఫ్, కిట్టు స్వామి తదితరులు పాల్గొన్నారు.





# సిటాడెల్ కోసం సామ్ ఎన్ని కోట్లు తీసుకుందంటే?

గతంలో కంటే సినిమాలు తగ్గించినా స్టార్ హీరోయిన్ సమంత క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ముఖ్యంగా ఆమె రెమ్యునరేషన్ మాత్రం పెరుగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో 'సిటాడెల్: హనీ బానీ' వెబ్ సిరీస్‌లో నటించినందుకు సమంత ఎంత పారితోషికం తీసుకుందన్నది సామాజిక మాధ్యమాల్లో వైరల్ గా మారింది. మయోసైటిస్‌తో బాధపడుతున్న సమంత తన ల ఎంపికలో చాలా చురుగ్గా ఉంటుంది. వ్యాధికి చికిత్స పొందుతున్న సమయంలో షూటింగ్‌లో పాల్గొనడం సవాలుతో కూడుకున్న పని. అందుకే రూ.కోట్లలో పారితోషకం తీసుకుంటోందీ అందాల తార. ఎన్నో హిట్ ల్లో నటించిన సమంత రూత్ ప్రభు వెబ్ సిరీస్ లోనూ తన ప్రతిభను నిరూపించుకుంది. యాక్షన్ పాత్రల ద్వారా అభిమానులను అలరించింది. రాజ్, డీకే దర్శకత్వంలో వచ్చిన 'ఫ్యామిలీ మ్యాన్ 2' వెబ్ సిరీస్‌లో సమంత నటించింది. ఇప్పుడు అదే రాజ్-డీకే దర్శకత్వం వహించిన 'సిటాడెల్: హనీ బానీ' సిరీస్‌లో, సమంతా యాక్షన్-ప్యాక్డ్ పాత్రను పోషించింది నివేదికల ప్రకారం, 'సిటాడెల్: హనీ బన్నీ' వెబ్ సిరీస్ కోసం సమంతా పారితోషికం సుమారు 10 కోట్లని తెలుస్తోంది. ఇదిలా ఉంటే సమంత తన కెరీర్‌లో ఒకే ప్రాజెక్ట్‌కి 10 కోట్ల రూపాయల పారితోషికం అందుకోవడం ఇదే తొలిసారి అని అంటున్నారు.

# అభిమానులు ఆందోళన చెందొద్దు..

## హీరో సూర్యకు జరిగిన ప్రమాదంపై స్పందించిన నిర్మాత



తమిళ స్టార్ హీరో సూర్యకు షూటింగ్‌లో ప్రమాదం జరిగింది. జిగర్‌తం డా డబుల్ ఎక్స్ దర్శకుడు కార్తిక్ సుబ్బరాజు, సూర్య కాంబోలో ఒక సినిమా తెరకెక్కుతున్న విషయం తెలిసిందే. 'సూర్య 44' గా వస్తున్న ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటుంది. ఇప్పటికే ఫస్ట్ షెడ్యూల్ అండమాన్‌లో కంప్లీట్ చేసుకున్న ఈ చిత్రం సెకండ్ షెడ్యూల్ ను ఊటీలో జరుపుకుంటుంది. అయితే ఈ షూటింగ్ సమయంలో ప్రమాదం జరగడంతో సూర్య తలకు గాయం అయినట్లు తెలుస్తుంది. ఇక ప్రమాదం అయిన వెంటనే అప్రమత్తం అయిన చిత్రయూనిట్ గాయ పడిన సూర్యను స్థానిక ఆసుపత్రికి తరలించారని తెలుస్తోంది.కాగా ఈ విషయంపై నిర్మాత రాజశేఖరన్ పాండియన్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. డియర్ ఫ్యాన్స్ ఇది చిన్న గాయం. దయచేసి చింతించ కండి, సూర్య ఇప్పుడు కోలుకున్నాడు. ఆందోళన చెందొద్దంటూ విజ్ఞప్తి చేశారు.



# ఇండస్ట్రీ చూపు భాగ్యశ్రీ బోర్సే వైపు..

టాలీవుడ్‌లో హీరోయిన్ల కొరత అనేది ఇప్పుడు కాదు.. ఎప్పట్నుంచో ఉంది. ఎంతోమంది కొత్త హీరోయిన్లు ఇండస్ట్రీకి వస్తున్నారు కానీ ఆ సమస్య మాత్రం అలాగే కంటిన్యూ అవుతూనే ఉంది. మధ్యలో కొందరు బ్యూటీస్ కొన్ని రోజుల వరకు ఆ లోటు తీర్చినట్లు కనిపిస్తుంటారు కానీ అది మాత్రం అలాగే ఉండే నెవర్ ఎండింగ్ ఇష్యూగా మారిపోతుంది. త్రిష, అనుష్క, నయనతార లాంటి సీనియర్స్ తర్వాత.. కాజల్, రకుల్, సమంత లాంటి వాళ్లు 5-10 ఏళ్ళ వరకు హీరోయిన్స్ లేని కొరతను తీర్చేసారు. కానీ ఇప్పుడొస్తున్న హీరోయిన్లకు అంత స్టామినా ఉండట్లేదు. పట్టుమని అరడజన్ లు చేయగానే కనీసం మ్యాప్‌లో కూడా కనిపించకుండా పోతున్నారు. ఆ మధ్య ఉప్పెన తర్వాత కృతి శెట్టి అలాగే వచ్చింది.. ఆ తర్వాత శ్రీలీల గురించి చెప్పనక్కర్లేదు. రెండేళ్ల పాటు ఏ లో చూసినా ఈమెనే కనిపించింది. ఓ టైమ్‌లో 10 లు చేసింది శ్రీలీల. ఏ షూటింగ్‌కు ఎప్పుడు వెళ్తుందో కూడా తెలియనంత బిజీ అయిపోయింది. కానీ గుంటూరు కారం తర్వాత శ్రీలీల కూడా డల్ అయిపోయింది. ఇప్పుడు భాగ్యశ్రీ బోర్సే వైపు చూస్తున్నారంతా. మిస్టర్ బచ్చన్ తో ఈ భామ ఇండస్ట్రీకి పరిచయం అవుతున్నారు. మొదటి విడుదల కాకముందే అమ్మడి గురించి అంతా ఆరా తీస్తున్నారు. కచ్చితంగా రేపు కానీ హిట్ అయిందంటే మాత్రం.. భాగ్యశ్రీ కెరీర్ భాగ్యరేఖ మారిపోవడం పక్కా. ఆగస్ట్ 15న మిస్టర్ బచ్చన్ విడుదల కానుంది. చూద్దామిక ఏం జరగబోతుందో..?

# శ్రీరాంసాగర్‌లో ఏటేటా ఇసుక మేటలు

## నీటి నిల్వ సామర్థ్యం క్రమేపి తగ్గుదల
## నిపుణుల నివేదికను పట్టించుకోని నాటి ప్రభుత్వం



**నిజామాబాద్, ప్రజానావ:** శ్రీరాంసాగర్‌లో ఏటేటా వరదల కారణంగా ఇసుక మేటలు పెరుగు తున్నాయని, పూడిక కారణంగా నిల్వ సామర్థ్యం తగ్గుతోందన్న ఆందోళన వ్యక్తం అవుతోంది. మొన్నటి వేసవిలో చుక్కనీరు లేకుండా ఎండిపోయింది. అప్పుడే పూడికను గుర్తించి చర్యలు తీసుకుని ఉంటే బాగుండేది. ఈ పూడిక సమస్యలపై నిపుణులు నివేదించి నా, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నా సమస్యకు పరిష్కారం దక్కడం లేదు. గతంలో చెరువుల్లో పూడిక తీసామని చెప్పకున్న నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం ఇలాంటి సీరియస్ సమస్యలపై స్పందించి తగిన చర్యలు తీసుకోలేకపో యింది. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి దశాబ్దం పూ-ర్తయినా ఇప్పటికీ చర్యలను చేపట్టక పోవడం గమనార్హం. రైతులకు 1983లో ప్రాజెక్టు అందు బాటులోకి వచ్చిన సమయంలో 112 టీఎంసీలు ఉన్న నీటి నిల్వ సామర్థ్యం.. 2010 వచ్చే వరకు 90 టీఎంసీలకు పడిపోయింది. వరదనీటి ద్వారా మట్టి, ఇసుక వచ్చి చేరడం వల్ల ఎస్సారెస్పీ సామర్థ్యం మరింత తగ్గిందని ఇంజనీరింగ్ నిపుణులు అంచనా వేశారు. అంతేకాకుండా ఉమ్మడి రాష్ట్రం హయాంలో 2014లో రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ అధికారులు ఎస్సారెస్పీలో 15 రోజుల పాటు సర్వే చేశారు. పోచంపాడు నుంచి బాబ్లీ వరకు పడవలలో ప్రాజెక్టు అంతా తిరుగుతూ హైడ్రోపోనిక్స్ విధానంలో సర్వే నిర్వహించారు. ప్రాజెక్టులోని అన్ని ప్రాంతాలు తిరిగి వివరాలు సేకరించారు. పూర్తి నివేదికను ప్రభుత్వానికి అందించారు. రాష్ట్ర ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ వారు నిర్వహించిన సర్వే ప్రకారం ప్రస్తుతం ప్రాజెక్టులో 80.10 టీఎంసీల నీళ్లే నిలువ ఉంటున్నాయని గతంలోనే ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. దీనిని పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ నివేదిక ప్రకారం గెజిట్ విడుదల చేయాలని ఇంజనీరింగ్ నిపుణులు నివేదికలో కోరారు. కాగా, అప్పుడే ప్రత్యేక రాష్ట్రం ఏర్పడటంతో ఈ నివేదికను పట్టించుకోలేదు. ఇప్పటికీ అమలు చేయలేదు. వారి సర్వే ప్రకారం ప్రతీ సంవత్సరం భారీగా మట్టి, ఇసుక వచ్చి చేరుతోంది. దీని వల్ల ప్రతియేటా ఒక టీఎంసీ వరకు సామర్థ్యం తగ్గుతోందని వారు అంచనా వేశారు. ఇలాగే ఇసుక, మట్టి కొన్నేళ్ల పాటు వస్తే నీటి నిల్వ సామర్థ్యం భారీగా తగ్గుతుందని వారు స్పష్టం చేశారు. ఇది ప్రాజెక్టు పరిధిలోని ఆయకట్టు రైతుల పంటపొలాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని నివేదికలో పేర్కొన్నారు. ఈ మట్టి, ఇసుక రాకను మొదటనే అరికట్టాలని వారి నివేదిక ద్వారా కోరారు. ప్రాజెక్టు ఎగువన గోదావరిలో వనాలు పెంచాలని, చిన్న, చిన్న చెక్‌డ్యాంలను నిర్మించాలని వారు సూచించారు. గోదావరి నదిలో చెట్లను పెంచుతే ఇసుక, మట్టి ప్రాజెక్టు వరకు రాకుండా ఆగుతుందని వారి నివేదికలో సూచించారు. ఇప్పటి వరకు మాత్రం ప్రభుత్వం ఆ నివేదికను పట్టించు కోలేదు. ప్రాజెక్టు నీటి నిల్వ సామర్థ్య వివరాలను మార్చలేదు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టును గోదావరి పై 112 టీఎంసీల సామర్థ్యంలో నిర్మించారు. ఈ ప్రాజెక్టును 1983లో జాతికి అంకితం చేశారు. అప్పటి నుంచి ప్రాజెక్టు ద్వారా ఆయకట్టుకు సాగునీటిని అందిస్తున్నారు. ప్రాజెక్టు ప్రారంభించినప్పటి నుంచి ఏడు సార్లు మినహా, మిగతా అన్ని సార్లు గేట్లను ఎత్తి వరద నీటినిను గోదావరి నదిలోకి వదిలారు. ప్రతియేడు ప్రాజెక్టుకు భారీగానే వరద వస్తుంది. గోదావరి, మంజీరా, హరిదా నదులతో పాటు వాగుల ద్వారా ప్రాజెక్టులోకి వరద నీరు వచ్చి చేరుతుంది. ప్రాజెక్టు నుంచి కాకతీయ, లక్ష్మి, సరస్వతీ కాలువల ద్వారా ఆయకట్టుకు సాగు నీరు అందిస్తున్నారు. ప్రాజెక్టుపై ఆధారపడి గుత్ప, అలీసాగర్‌తో పాటు ఇతర ఎత్తిపోతల పథకాలకు కూడా సాగునీరు అందిస్తున్నారు. ప్రాజెక్టును నిర్మించిన సమయంలో నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్ ఉమ్మడి జిల్లా పరిధిలోని ఆయకట్టుకు సాగునీరు అందించాలని నిర్ణయించారు. ఇందుకోసం సాగునీటి కాలువల నిర్మాణం చేపట్టారు. ఇప్పటికీ 90 టీఎంసీల నీళ్లు ఉన్నట్లే నివేదికలు ఇస్తున్నారు. వరద ద్వారా వచ్చే మట్టి, ఇసుక నియంత్రణకు చర్యలు తీసు కోలేదు. ప్రాజెక్టు అధికారులు మాత్రం ఇంజనీరింగ్ పరిశోధన సంస్థ సర్వే చేసింది వాస్తవమేనని తెలిపారు. దానిపై నిర్ణయం తీసుకోవాల్సింది ప్రభుత్వమేనని వారు తెలిపారు. ప్రభుత్వం ఎస్సారెస్పీపై దృష్టి సారించి చర్యలు చేపడితే నీటి నిల్వ సామ-ర్థ్యం పెరగగలదు. ఈ వర్షాకాలం ముగిసిన తరవాత కాంగ్రెస్ ప్రభుత్వం ఇందుకు పూనుకుంటే మంచిదని రైతులు అంటున్నారు.

# ఆలస్యం కావచ్చు.. కానీ తిరస్కరణ జరగదు

## సిసోడియాకు బెయిల్‌పై సునీతా కేజ్రీవాల్ స్పందన



**న్యూఢిల్లీ, ఆగస్ట్ 9 :** ఢిల్లీ మాజీ ఉపముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ సీనియర్ నేత మనీశ్ సిసోడియాకు భారీ ఊరట లభించిన క్రమంలో సిఎం కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ స్పదించారు. మద్యం కుంభకోణం కేసులో ఆయనకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూ చేసింది. ఈ నేపథ్యంలో సిసోడియాకు బెయిల్ రావడంపై ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ తాజాగా స్పందించారు. ఆలస్యం అయినా న్యాయమే గెలుస్తుందని అర్థం వచ్చేలా ఓ ట్వీట్ పెట్టారు. 'న్యాయం జరగడంలో కొంత ఆలస్యం కావొచ్చు. కానీ, తిరస్కరించబడదు' అని ఎక్స్‌లో పేర్కొన్నారు. మద్యం కుంభకోణం కేసులో గతేడాది ఫిబ్రవరి 26న సిసోడియాను అధికారులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. అప్పటి నుంచి తీహార్ జైల్లోనే ఉంటున్నారు. బెయిల్ కోసం తీవ్రంగా పోరాటం చేశారు. ఈ క్రమంలో సుప్రీం తీర్పుతో 17 నెలలుగా జైలు జీవితాన్ని గడుపుతున్న సిసోడియాకు భారీ ఊరట లభించినట్లైంది. ఈ నేపథ్యంలో దేశ అత్యున్నత న్యాయస్థానం తీర్పుపై ఆమ్ ఆద్మీ పార్టీ సంతోషం వ్యక్తం చేసింది. చివరికి సత్యమే గెలిచింది అంటూ ఆప్ నేతలు సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నారు. ఇక ఇదే కేసులో సీఎం అరవింద్ కేజ్రీవాల్ కూడా అరెస్టైన విషయం తెలిసిందే. ఈ ఏడాది మార్చిలో కేజ్రీని ఈడీ అరెస్ట్ చేసింది. అప్పటి నుంచి ఆయన కూడా బెయిల్ కోసం తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఈడీ కేసులో సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేసినప్పటికీ.. ప్రస్తుతం సీబీఐ కేసులో తీహార్ జైలులో జ్యుడీషియల్ కస్టడీలో ఉన్నారు. మరోవైపు కేజీ జ్యుడీషియల్ కస్టడీని ఈ నెల 20 వరకు పొడిగిస్తూ రౌస్ అవెన్యూ కోర్టు గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. కస్టడీ గడువు ముగియడంతో సీబీఐ ఆయనను తిహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టులో హాజరుపరిచారు.



# నగరంలో డిజిటల్ సర్వే

## చాపకింది నీరులా వివరాల సేకరణ

- సమగ్రత కోసమే అంటున్న ఆమ్రపాలి
- అయినా ప్రజల్లో తొలగని అనుమానాలు

హైదరాబాద్‌లో ఇప్పుడు ఇంటింటి సర్వే జరగబోతోంది. గతంలో టిఆర్ఎస్ అధికారంలోకి రాగానే ఇంటింటి సర్వే జరిపింది. దాని వల్ల ఒనగూరిన ప్రయోజనాలేంటో తెలియదు. దాని వివరాలు కూడా బయట పెట్టలేదు. తాజాగా నగరంలో కొత్తగా చేపట్టే సర్వే దేనికి ఉద్దేశించిందో కూడా చెప్పడం లేదు. అయితే డిజిటల్ నంబర్లు కేటాయిస్తామని అంటున్నా..ఆస్తి మదింపునకే అన్న విమర్శలు కూడా ఉన్నాయి. సర్వేపై ఎలాంటి అపోహలు అసవరం లేదని కమిషన్ ఆమ్రపాలి స్పష్టం చేశారు. జీఐఎస్ సర్వేతో ఇంటింటికీ ఓ డిజిటల్ అడ్రెస్ ఐడీ ఇస్తారని దాని ఆధారంగానే ఇకపై సేవలు అందుతాయని పేర్కొన్నారు. ఈ ఐడీని ప్రతి ఇంటికి అతికిస్తారని తెలిపారు. సర్టిఫికేట్లు ఇతర డాక్యుమెంట్లు ఈ ఐడీ ఆధారంగానే నేరుగా ఇంటికి వచ్చే వెసులుబాటు ఉందన్నారు. అత్యవసర సేవలు కూడా వేగంగా అందుకోవచ్చని తెలిపారు. ఆయా ప్రాంతాల్లో ప్రభుత్వ సేవల్లో జరిగే అలసత్వాన్ని కట్టడి చేయొచ్చని అంటున్నారు.

**ఖైరతాబాద్, ప్రజానావ:** గ్రేటర్ హైదరాబాద్‌లో ప్రజలకు మెరుగైనా సేవలు అందించేందుకు జీఐఎస్ సర్వే నిర్వహిస్తున్నట్లు జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి తెలిపారు. ప్రభుత్వ, ప్రైవేటు సేవల్లో జవాబుదారీతనం పెంచేందుకు ఈ సర్వే ఉపయోపడుతుందని అన్నారు. సర్వే చేస్తున్నారని తెలిసి ప్రజల్లో ఉన్న భయాందోళనలు తొలగించే ప్రయత్నం చేశారు. సర్వే అనంతరం ప్రభుత్వ, ప్రైవేటు భవనాలు, యుటిలిటీస్ జియో ఫెన్సింగ్ అవుతాయన్నారు. సర్వే కోసం ఇంటికి వచ్చే సిబ్బంది వ్యక్తిగత సమాచారం అడగబోరని ఆమ్రపాలి అన్నారు. ఆధార్, పాన్ కార్డ్ వివరాలు తెలుసుకోరని పేర్కొన్నారు. సర్వే చేసే సిబ్బంది ఆ ప్రాంతంలో ఉన్న భవనాలు సొంత భవనాలా, ప్రభుత్వ భవనాలా, వాణిజ్య భవనాలా, అపార్టమెంటా, గ్రూప్ హౌసింగ్, లేకా ప్రార్థనా మందిరమా, ఖాళీ స్థలాలు ఎవరిది అనేది తెలుసుకో నున్నారు. భవనం లేదా ప్లాట్ ఫొటోలు. భవనానికి పేరుంటే పేరు, ఇంటిముందు రోడ్డు వెడల్పు, ప్లింత్ ఏరియా, ఎన్ని అంతస్తులు, ఎన్ని ప్లాట్స్, ఎన్ని లిఫ్టులు, పార్కింగ్ ఏరియా ఎంత, ఫైర్ సేఫ్టీ ఏర్పాట్ల వివరాలు సేకరిస్తారని తెలుస్తోంది. ఈ సర్వే కాస్ట్ రూ. 22 కోట్లుగా చెప్పుకొచ్చారు. ఇప్పటి వరకు 158 కిలోమీటర్ల మేర డ్రోన్ సర్వే పూర్తయినట్టు తెలిపారు. 1,14,020 ఇళ్ల డిజిటలైజేషన్ జరిగిందని పేర్కొన్నారు. ప్రస్తుతం హైదర్‌నగర్, మియాపూర్, చందానగర్, కేపీహెచ్ బీకాలనీ, ఉప్పల్, హయత్ నగర్‌లో సర్వే నడుస్తోందన్నారు. విద్యుత్, నల్లా బిల్లులు ఇవ్వాల వద్దా అనేది ఎవరి వ్యక్తిగత నిర్ణయంపై ఆధారపడి ఉంటుందని పేర్కొన్నారు. ఇప్పటికే చాలా రాష్ట్రాలు, నగరాల్లో ఈ సర్వే చేపట్టారని తెలిపారు. ఉత్తర్‌ప్రదేశ్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో ఇలాంటి సర్వే విజయవంతంగా పూర్తి అయిందన్నారు. జీఐఎస్ సర్వే ఇప్పటి వరకు హైదరాబాద్‌లో జరగలేదని అలా జరిగితే స్టార్టప్ కంపెనీలు వచ్చేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. శాటిలైట్, డ్రోన్, ఇంటింటి పర్యటనతో తీసుకున్న వివరాల ఆధారంగా జరిగే మ్యాపింగ్‌తో జరిగే ప్రయోజనాలు భవిష్యత్‌లో ప్రజలు తెలుసుకుంటారని అన్నారు. కబ్జా అనే మాట లేకుండా చేయొచ్చని తెలిపారు. చెత్త సేకరించే వాళ్లు తమ ఇంటికే కొన్నిసార్లు రావడం లేదని దాని వల్ల ఇబ్బంది పడుతున్నామని పలువురుఅన్నట్లు ఆమ్రపాలి ఉదాహరిస్తూ... ఇక ప్రజలు ఎదుర్కొన్న ఇబ్బందులు కూడా ఉన్నాయని... ఇకపై చెత్త సేకరించిన ఇంటి నెంబర్ ఫోన్లో అప్‌లోడ్ చేస్తే ఆ ఇంటి నుంచి చెత్త తీసుకున్నట్టు ఆన్‌లైన్‌లో రిజిస్టర్ అవుతుందని తెలిపారు. అలా హైదరాబాద్‌లో ఎన్ని ఇళ్ల నుంచి చెత్త సేకరిస్తున్నారు. ఎంత సిబ్బంది కావాల్సి ఉంటుందనే తెలుస్తుందన్నారు. ఈ సర్వేపై ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని కేవలం భవనాల వివరాలు, పీటీఐఎన్ వివరాలు మాత్రమే తెలుసుకుంటారని పేర్కొన్నారు. అంతకు మించిన వివరాలు అడగబోరని అన్నారు. ప్రజలు చెప్పే వివరాలు జీహెచ్ఎంసీకి మాత్రమే తెలుస్తాయని వేరే వ్యక్తులకు తెలిసే ఛాన్స్ లేదన్నారు. గోప్యత పాటిస్తామని వివరించారు. పొరపాటున తప్పుడు సమాచారం ఇచ్చినా తర్వాత సరిచేసుకునే వీలు కూడా ఇస్తామన్నారు. ఓనర్‌షిప్ వివరాలు పట్టించుకోబోమని తెలిపారు.

# టమాటా రైతులకు మంచికాలం

- అమాంతంగా పడిపోకుండా ధరల స్థిరీకరణ
- ధరలు పెరగడంతో ఆనందంలో రైతాంగం




**చిత్తూరు, ప్రజానావ:** ఉమ్మడి చిత్తూరు జిల్లా పడమటి మండలాల్లో ఖరీఫ్ సీజన్‌లో సాగు చేసిన టమోటా రైతులు క్రమంగా లాభాల్లో పడుతున్నారు. ఇటీవల టమాటా ధరలు గతంలో లాగా అమాంతంగా పడిపోవడం లేదు. మార్కెట్లో స్థిరీకరణ సాగుతోంది. ఇటీవల మ-రోమారు టమాటా ధరలు అమంతంగా వందకు పెరిగాయి. ఇప్పుడు 40-50 మధ్యన కొనసాగుతున్నాయి. దీంతో రైతులకు గిట్టుబాటు ధరలు వస్తున్నాయి. పంట ఎక్కువగా సాగు చేసి గిట్టుబాటు ధరలు దక్కడంతో లాభాలు పండించారు. గతంలో ఏటా పండించిన పంటలకు పతనమైన ధరలతో దిక్కుతోచని స్థితిలో ఉన్న రైతులకు ఇటీవలి ధరలు భారీగా లాభాలు తెచ్చి పెట్టాయి. గతంలో టమోటా ఇతర ఉద్యాన పంటలకు, పూలతోటల సాగుకు ఎకరాకు రూ.5 నుంచి 15 వేల వరకూ ప్రభుత్వం ప్రోత్సాహకరంగా అందజేసేది. దీంతో పెట్టుబడులకు రైతులు తడుముకోవలసిన పని ఉండేది కాదు. అదే విధంగా టమోటా ధరలు కనిష్ట స్థాయికి పడిపోయినప్పుడు ప్రభుత్వం చొరవ తీసుకుని గిట్టుబాటు ధరకు కొనుగోలు చేసి ధరల పతనాన్ని నియంత్రించేది. గత మూడేళ్లుగా ఆ పరిస్థితులు లేవు. ఏ పంట పెట్టాలన్నా రైతులు పెద్ద సాహసమే చేయాల్సి వచ్చేది. ఇక్కడ రైతులు కష్ట, నష్టాలను ఓర్చుకుంటూ ఏళ్లుగా టమోటా పంటనే సాగు చేస్తూ జీవనం సాగించారు. ఎకరా పొలం దగ్గర నుంచి పది ఎకరాల పొలం ఉన్న రైతు వరకు ఈ సీజన్‌లో ఎంతో కొంత పంట సాగు చేస్తేనే వారికి తృప్తి. అంతే కాక అధునాతన పంట విధానంతో జిల్లా, ఇతర ప్రాంతాల రైతులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. ఇప్పుడు లాభాలు లక్షల్లో ఆర్జిస్తున్నారు. ఇక తమకు ఢోకా లేదన్న రీతిలో ధీమాగా ఉన్నారు. పంట సాగు ప్రకృతి వైపరీత్యాలు, ధరలు పతనంతో కుదేలు చేసినా మంచి రోజులు రాకపోతాయా అన్న ఆశతో ఇంతకాలం ఎదురు చూశారు. అనూహ్య రీతిలో మే నెల చివరివారం నుంచి టమోటా ధరలు పుంజుకున్నాయి. జూన్‌లో ధరలు చుక్కలనంటాయి. మదనపల్లె, కలికిరి, పలమనేరు, కలకడ, గుర్రంకొండ మార్కెట్లలో కిలో రూ.వందకు చేరుకుంది. బహిరంగ మార్కెట్లలో వినియోగదారులు కిలో రూ.100 నుంచి రూ.125 వరకూ ధర పెట్టి కొనక తప్పలేదు. ఈ సీజన్‌లో ధైర్యం చేసి సాగు చేసిన కొంతమంది రైతులను లక్షాధికారులను చేసింది. ధరలు ఆశాజనకంగా ఉండటంతో అప్పటి వరకూ స్తబ్దుగా ఉన్న రైతులు టమోటా సాగుకు పూనుకున్నారు. దీంతో దిగుబడి ఇబ్బడి ముబ్బడిగా పెరిగిన టమోటాలు మార్కెట్లను ముంచెత్తాయి. ఫలితంగా ధరలు కూడా కలసివచ్చి రైతులను లక్షాధికారులను చేశాయి. ఎకరాకు దాదాపు రూ.2 లక్షల వరకు పెట్టుబడులు పెట్టి రెండు చేతుల ఆర్జించారు. ప్రతికూలతలను అధిగమించి పంటను సాధించి ధరలు పెరగంతో రైతులకు ఊరట దక్కింది. రైతులకు కావాల్సిన సౌకర్యాలను ప్రభుత్వం గుర్తించి ఆదుకుంటే రైతులకు కొంతైనా ఉపశమనం కలుగుతుంది. ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించాలి. భారీ పంట వ్యయంతో కూడిన టమోటా సాగుపై రైతులు ఆసక్తి చూపుతున్నారు. విధి వక్రీకరిస్తే తలకిందులయ్యే పరిస్థితి ఎదురవుతోంది. రైతులకు అధికారులు తమ సూచనలు, సలహాలు అందించి టమోటాలో అంతర పంటల సాగు ఇతర లాభదాయ కమైన పంటల సాగుపై అవగాహన కల్పిస్తే నష్టాల నుంచి రైతు బయట పడే ఉపశమనం కలుగుతుంది.

www.prajanaava.in

హైదరాబాద్
శనివారం, ఆగస్టు 10, 2024

ప్రజానావ
ప్రతి అక్షరం జనం కోసం..



# భారత్‌కు మరో కాంస్యం

- రెజ్లింగ్‌లో అదరగొట్టిన అమన్ సెహ్రావత్
- ప్యూర్టో రికోకు చెందిన డారియన్ టోయ్ క్రూజ్‌పై 13-5 తేడాతో విజయం

**పారిస్:** పారిస్ ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ అమన్ సెహ్రావత్ అదరగొట్టాడు. పారిస్ ఒలింపిక్స్‌లో శుక్రవారం జరిగిన పురుషుల 57 కేజీల రెజ్లింగ్‌లో భారత గ్రాప్లర్ అమన్ సెహ్రావత్ కాంస్య పతకాన్ని కైవసం చేసుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న గేమ్స్‌లో భారత్‌కు ఇది ఆరో పతకం.. అంటే.. ఇప్పటి వరకు భారత్ ఒక రజతం మరియు ఐదు కాంస్యం పతకాలు తన ఖాతాలో వేసుకుంది.. తన తొలి ఒలింపిక్స్‌లో కాంస్య పతక పోరులో ప్యూర్టో రికోకు చెందిన డారియన్ టోయ్ క్రూజ్‌పై అమన్ 13-5 తేడాతో గెలుపొందాడు.. మొత్తంగా పురుషుల 57 కేజీల ఫ్రీస్టైల్ రెజ్లింగ్‌లో అమన్ సెహ్రావత్ కాంస్యం గెలుచుకున్నాడు.. తద్వారా ప్యారిస్ ఒలింపిక్స్‌లో భారత్‌కు పతకం సాధించిన మొదటి రెజ్లర్‌గా నిలిచాడు. అతను ఒలింపిక్ పతకాన్ని గెలుచుకున్న ఏడో భారతీయ ఆటగాడు.. దీంతో.. కేడీ జాదవ్, సుశీల్ కుమార్, యోగేశ్వర్ దత్, సాక్షి మాలిక్, బజరంగ్ పునియా మరియు రవి దహియాలతో కూడిన క్లబ్‌లో చేరాడు. జాదవ్, యోగేశ్వర్, సాక్షి, బజరంగ్ మరియు



దహియా నుండి ఒక్కొక్కటి మరియు సుశీల్ నుండి రెండు పతకాలతో భారతదేశానికి క్రీడ నుండి వచ్చిన ఎనిమిదో పతకం అతనిది. సెహ్రావత్ కాంస్యం పారిస్‌లో భారత్‌కు ఐదో పతకం కాగా, ఈ ఏడాది ఓవరాల్‌గా ఆరో పతకం.

### అమన్ సెహ్రావత్ ఎవరు..?

పారిస్ ఒలింపిక్స్ రెజ్లింగ్‌లో భారత్‌కు ఒకే ఒక పతకం వచ్చింది. అది కూడా అమన్ సెహ్రావత్ కాంస్య పతకం దేశానికి అందించాడు. దీంతో గత ఐదేళ్లుగా ఒలింపిక్స్‌లో రెజ్లింగ్‌లో భారత్ పతకం సాధిస్తూ వస్తోంది. ఇక అమన్ సాధించిన ఈ ఘనత గురించి ప్రపంచం చర్చించుకుంటోంది. అసలు అమన్ ఎవరు.. ఏ రాష్ట్రానికి చెందిన వాడు అని భారతీయులు కూడా అమన్ గురించి తెలుసుకునేందుకు ఆసక్తి చూపుతున్నారు. అండర్ 23 రెజ్లింగ్ ఛాంపియన్‌షిప్‌లో బంగారు పతకం సాధించిన తొలి భారతీయ రెజ్లర్‌గా అమన్ గుర్తింపు పొందాడు. దీంతోనే ఈ యువ రెజ్లర్ వెలుగులోకి వచ్చాడు. హర్యానాలోని ఝజ్జర్ జిల్లా బిరోహర్ గ్రామంలో 2003 జూలై 16న అమన్ సెహ్రావత్ జన్మించాడు. చిన్నతనంలోనే తల్లిదండ్రులను కోల్పోయిన అమన్.. ఆ తర్వాత తన తాతయ్య వద్ద పెరిగాడు. 10 ఏళ్లకే కుస్తీ బరిలోకి దిగి అద్భుతాలు సృష్టించాడు. ఇక తాజాగా ఒలింపిక్స్‌లో భారత్ తరపున మెడల్ సాధించిన అత్యంత పిన్న వయస్కుడిగా రికార్డు సృష్టించాడు. అమన్ 21 ఏళ్లకే తాను పాల్గొన్న తొలి ఒలింపిక్స్‌లో కాంస్య పతకాన్ని సాధించాడు. 2012 ఒలింపిక్స్‌లో సుశీల్ కుమార్ రెజ్లింగ్‌లో రజత పతకాన్ని సాధించడంతో ఆయన్ను స్ఫూర్తిగా తీసుకున్నాడు అమన్. పదేళ్ల వయసులో నార్త్ ఢిల్లీలోని ఛత్రసాయి స్టేడియంలో తన పేరును నమోదు చేసుకున్నాడు. ఇక అక్కడ ప్రారంభమైన అమన్ రెజ్లింగ్ ఏకంగా ఒలింపిక్స్‌లో మెడల్ సాధించే వరకు వెళ్లింది. 2021లో సెహ్రావత్ తొలి నేషనల్ ఛాంపియన్‌షిప్ టైటిల్‌ను కైవసం చేసుకున్నాడు. 2022లో అండర్ 23 ఆసియా రెజ్లింగ్ ఛాంపియన్షిప్‌లో పసిడి పతకం సాధించాడు. అండర్ 23 వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో మరో బంగారు పతకం సాధించిన అమన్.. 2023 ఏప్రిల్‌లో అస్తానాలో జరిగిన ఆసియా రెజ్లింగ్‌లో పసిడి పతకం సాధించాడు. జనవరి 2024లో జాగ్రెబ్ ఓపెన్ రెజ్లింగ్ టోర్నమెంట్‌లో 57కేజీల ఈవెంట్‌లో బంగారు పతకం సాధించాడు. ఇస్తాంబుల్‌లో జరిగిన 2024 వరల్డ్ రెజ్లింగ్ ఒలింపిక్ క్వాలిఫికేషన్ టోర్నమెంట్లో పారిస్ ఒలింపిక్స్‌కు అర్హత సాధించాడు.

# అసాధారణం.. అద్భుతం

- ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించిన పాక్ అథ్లెట్
- 40 ఏళ్లుగా దేశం ఎదురు చూస్తున్న కల సాకారం
- ఆటకు పేదరికం అడ్డుకాదని నిరూపించిన అర్షద్ నదీమ్




**పారిస్:** ఫ్రాన్స్ వేదికగా జరుగుతున్న విశ్వక్రీడలు ఒలింపిక్స్‌లో గురువారం అర్ధరాత్రి పెను సంచలనం నమోదైంది. పాకిస్థాన్ యువ అథ్లెట్ అర్షద్ నదీమ్ జావెలిన్ త్రో విభాగంలో స్వర్ణ పతకం సాధించి పెను ప్రకంపనలు సృష్టించాడు. భారత యువ అథ్లెట్, టోక్యో ఒలింపిక్స్ పసిడి పతక విజేత నీరజ్ చోప్రాను వెనక్కి నెట్టి అర్షద్ పసిడి పతకాన్ని ముద్దాడాడు. ఇదే క్రమంలో 40 ఏళ్లుగా పాకిస్థాన్ ఎదురు చూస్తున్న ఒలింపిక్ స్వర్ణ పతకం కలను సాకారం చేశాడు. ఉత్కంఠభరితంగా సాగిన జావెలిన్ త్రో ఫైనల్లో నదీమ్ అసాధారణ ప్రతిభను కనబరిచాడు. నీరజ్ చోప్రా నుంచి గట్టి పోటీ ఉంటుందని భావించినా అతని కంటే ఎంతో పైస్థాయిలో నిలిచి ఒలింపిక్ ఛాంపియన్‌గా అవతరించాడు. స్వర్ణం సాధించే క్రమంలో నదీమ్ సరికొత్త ఒలింపిక్ రికార్డును నెలకొల్పాడు. నదీమ్ ఏకంగా 92.97 మీటర్ల దూరంలో ఈటెను విసిరి పెను సంచలనం సృష్టించాడు. నీరజ్ కూడా అద్భుత ఆటను కనబరిచినా 90 మీటర్ల మార్క్‌ను అందుకోలేక పోయాడు. నీరజ్ 89.45 మీటర్ల దూరంలో ఈటెను విసిరి రెండో స్థానంతో రజతం దక్కించుకున్నాడు. ఇక ఈసారి ఫేవరెట్‌గా బరిలోకి దిగిన అండర్సన్ (గ్రెనెడా) కాంస్యం పతకంతో సరిపెట్టుకున్నాడు.

### అసాధారణ ప్రతిభావంతుడు..

ఇక ఒలింపిక్ స్వర్ణ పతక విజేత నదీమ్ అపార ప్రతిభావంతుడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. పాకిస్థాన్‌లోని నిరుపేద కుటుంబంలో జన్మించిన నదీమ్ అంచెలంచెలుగా ఎదుగుతూ ఈ స్థాయికి చేరుకున్నాడు. ఏడాదికి కేవలం ఒక్కసారి మాత్రమే ఇంట్లో మాంసం వండుకునేంత పేదరికం కలిగిన కుటుంబం నుంచి వచ్చిన నదీమ్ నేడు ఒలింపిక్‌లో స్వర్ణం సాధించి ఎందరికో ఆదర్శంగా నిలిచాడు. నదీమ్ తండ్రి ఓ కూలి. అతడి గ్రామంలోని ప్రజలు చందాలేసుకుని నదీమ్‌కు శిక్షణ ఇప్పించారు. నదీమ్ కూడా వాళ్ల నమ్మకాన్ని వమ్ముచేయలేదు. బుద్ధిగా శిక్షణ తీసుకున్నాడు. ఇక ఆటకు అవసరమైన కొత్త పరికరాలు కొనే స్థోమత లేకపోవడంతో పాత వాటినే జాగ్రత్తగా వాడుకన్నాడు. చివరికి విశ్వక్రీడలకు వెళ్లేందుకు సరైన వనరులు లేకపోతే వాటిని సమకూర్చుకోవడానికి ఎంతో శ్రమించాడు. ఎట్టకేలకు తన కలల వేదికపైకి అడుగుపెట్టి..ఒలింపిక్ ఛాంపియన్‌గా నిలిచాడు. ఇదే క్రమంలో 40 ఏళళ్లుగా అతడి దేశం పాకిస్థాన్ ఎదురుచూస్తున్న పసిడి పతకం కలను నెరవేర్చాడు. పాకిస్థాన్‌లోని మియా చాను సమీపంలోని ఖనేవాలే గ్రామంలో నదీమ్ 1997 జనవరి 2న జన్మించాడు. అతని తండ్రి మహ్మద్ అష్రఫ్ భవన నిర్మాణరంగంలో కూలి. ఆ కుటుంబంలోని ఏడుగురు సంతానంలో నదీమ్ మూడో వాడు. కాగా, నదీమ్ చిన్నప్పటి నుంచే క్రీడల్లో ముందుండేవాడు. ఆరంభంలో క్రికెట్ ఆడేవాడు. జిల్లా స్థాయి టోర్నీల్లో కూడా ఆడాడు. క్రికెట్, ఫుట్‌బాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ వంటి క్రీడల్లో నదీమ్ అద్భుతంగా రాణించేవాడు. అతని ప్రతిభను కోచ్ రషీద్ అహ్మద్ సాకీ గుర్తించాడు. తన పర్యవేక్షణలో అతడిని తీర్చిదిద్దడం మొదలు పెట్టాడు. నదీమ్ జావెలిన్ కెరీర్ 2015లో ప్రారంభమైంది. తర్వాతి సంవత్సరమే వరల్డ్ అథ్లెటిక్స్ నుంచి స్కాలర్‌షిప్ అందుకున్నాడు. అంతేగాక మారిషస్‌లోని ఐఎఎఫ్ హైపెర్ఫార్మింగ్ ట్రెయినింగ్ సెంటర్‌లో శిక్షణ తీసుకున్నాడు. అయితే కెరీర్ అనుకున్నంత సాఫీగా ఏమీ సాగలేదు. పలుసార్లు గాయపడ్డాడు. దీంతోపాటు సొంత దేశం పాకిస్థాన్‌లో అతడికి స్కాలర్‌షిప్ లభించడం కూడా కష్టమైంది. ఇలాంటి స్థితిలో ఆయా టోర్నీలు ఆడేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే ఖర్చుల కోసం గ్రామంలోని వారు చందాలు వేసుకొని డబ్బులు ఇచ్చేవారు. ఈ విషయాన్ని అర్షద్ తండ్రి స్వయంగా వెల్లడించారు. 2016లో జరిగిన దక్షణాసియా క్రీడల్లో నదీమ్ కాంస్య సాధించాడు. 2022లో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో తొలిసారి 90 మీటర్ల మైలురాయిని అందుకుని స్వర్ణం గెలుచుకున్నాడు. ఈ ఏడాది ఫిబ్రవరిలో నదీమ్ తన ఒలింపిక్ శిక్షణ మొదలు పెట్టాడు. కానీ, గాయానికి గురవ్వడంతో రెండు నెలలు విశ్రాంతి తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. అయినా కూడా గాయాలను తట్టుకుంటూ నదీమ్ ముందుకు సాగాడు. అసాధారణ ఆటతో ఏకంగా ఒలింపిక్స్‌లో స్వర్ణం సాధించి నయా చరిత్ర సృష్టించాడు.

## నీరజ్‌కు ప్రధాని మోడీ అభినందనలు

**న్యూఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో రజత పతకం సాధించిన భారత స్టార్ అథ్లెట్ నీరజ్ చోప్రాను భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ అభినందించారు. ఈ సందర్భంగా ప్రధాని జావెలియన్ త్రోయర్ నీరజ్ చోప్రాకు ఫోన్ చేసి అభినందనలు తెలిపాడు. నీరజ్ గాయం గురించి అడిగి తెలుసుకున్నాడు. అలాగే నీరజ్ తల్లి చూపిన క్రీడాస్ఫూర్తిని ప్రధాని కొనియాడు. మరోసారి దేశం గర్వపడేలా చేశావు. అర్ధరాత్రి ఒంటి గంట సమయంలో కూడా ప్రజలు ఎంతో నమ్మకంతో నీ ఆటను వీక్షించారు. నీవు కూడా వారి నమ్మకాన్ని నిలబెడుతూ అసాధరణ ప్రతిభతో రజతం సాధించావు. నీవు సాధించిన ఈ పతకం ఎందరికో స్ఫూర్తిగా నిలుస్తుందని ప్రధాని పేర్కొన్నారు.

# రజతానికి వినేశ్ అర్హురాలే

### భారత క్రికెట్ దిగ్గజం సచిన్

**ముంబై:** భారత స్టార్ మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్‌కు టీమిండియా మాజీ క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ బాసటగా నిలిచాడు. వినేశ్ రజత పతకానికి అర్హురాలేనని..కాస్ తీర్పు ఆమెకు అనుకూలంగా వస్తుందని ఆశిస్తున్నట్టు సచిన్ పేర్కొన్నాడు. వినేశ్‌పై అనర్హత వేటుపడడం, ఆమె పతకం సాధించే అవకాశం కోల్పోవడం తనను ఎంతో బాధించిందన్నాడు. వినేశ్‌కు రజత పతకం ఇవ్వాల్సిందేనని సచిన్ సూఇంచాడు. ఫొగాట్ రజత పతకానికి అర్హురాలేనన్నాడు. అంపైర్ తీర్పునకు సమయం అసన్నమైందన్నాడు. వినేశ్‌కు కచ్చితంగా రజతం వస్తుందనే నమ్మకాన్ని సచిన్ వ్యక్తం చేశాడు. ప్రతి ఆటలోనూ నియమాలుంటాయి. వాటిని సందర్భోచితంగా చూడాల్సి ఉంటుంది. స్వచ్ఛమైన ఆటతీరుతో వినేశ్ ఫొగాట్ ఫైనల్‌కు అర్హత సాధించింది. ఫైనల్స్‌కు ముందు అదనపు బరువును కలిగివుందనే కారణంతో నిర్వాహకులు వినేశ్‌పై అనర్హత వేటువేశారు. ఈ క్రమంలో నిర్వాహకులు వ్యవహరించిన తీరును సచిన్ తప్పుపట్టాడు. అనర్హత వేటు వేసేందుకు సహేతుక కారణం కనిపించడం లేదన్నాడు. వినేశ్ విషయంలో ఒలింపిక్ నిర్వాహకులు పెద్ద తప్పిదానికి పాల్పడ్డారని సచిన్ ఎక్స్‌లో పేర్కొన్నాడు. కాగా, కాస్ తీర్పు కోసం తాను కూడా ఎంతో అతృతతో ఎదురు చూస్తున్నానని, తీర్పు వినేశ్‌కు అనుకూలంగా వస్తుందనే తాను భావిస్తున్నటుట సచిన్ అభిప్రాయపడ్డాడు.





## రూ.కోటి రివార్డు, డిఎస్పీ ఉద్యోగం

**పారిస్:** ఒలింపిక్స్‌లో భారత హాకీ జట్టు కాంస్య పతకం సాధించిన విషయం తెలిసిందే. గురువారం జరిగిన కాంస్య పతక పోరులో 2-1తో స్పెయిన్పై గెలుపొం దింది. కాగా ఈ జట్టులో భాగమైన హాకీ ప్లేయర్ వివేక్ సాగర్ ప్రసాద్ మధ్యప్రదేశ్ కు చెందిన ప్లేయర్ కావడంతో ఆ రాష్ట్ర ప్రభుత్వం అతడికి భారీ నజరానా ప్రకటిం చింది. ఈ మేరకు మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్ శుక్రవారం వివేక్తో ఫోన్లో మాట్లాడారు. దేశానికి పతకం తెచ్చినందుకు రాష్ట్ర ప్రజల తరపున అభినందనలు తెలిపారు. ప్రభుత్వం తరపున రూ.కోటి రివార్డుతో పాటు డీఎస్పీగా ఉద్యోగం ఇవ్వనున్నట్లు ప్రకటించారు. 52 ఏళ్ల తర్వాత తొలిసారిగా భారత్ స్పెయిన్ను 2-1తో ఓడించి ఒలింపి క్స్లో వరుసగా రెండో కాంస్య పతకాన్ని కైవసం చేసుకుంది.

దీంతో ప్లేయర్లకు హాకీ ఇండియా రివార్డు ప్రకటించింది. ఆటగాళ్ల లో ఒక్కొక్కరికి రూ.15 లక్షలు, సహాయక సిబ్బందికి రూ.7.5 లక్షల చొప్పున నజరానా అందించనుంది. మరోవైపు, ఒడిశా సీఎం మాంఝి సైతం హాకీ ప్లేయర్లకు రివార్డు ప్రకటించారు. తమ రాష్ట్రం తరఫున ఆటగాళ్లకు రూ. 15 లక్షలు, సహాయక సిబ్బందికి రూ.10 లక్షలు చొప్పున ఇవ్వనున్నట్లు ప్రకటించారు. అలాగే, ఒడిశాకు చెందిన అమిత్ రోహిదాస్కు రూ.4 కోట్ల రివార్డును ఇస్తున్నట్లు తెలిపారు.

Printed, Published and Owned by Adula Thirupathi, Printed at Ramani Web Offset Printers, H.No 8-82/11/1, Auto Nagar, Bommakal Road, Village, mdl & Dist : Karimnagar 505001,Telangana State, Published from 2-5-23, Mudhiraj street, Vemulawada Town, mandal, Siricilla Dist, (Karimnagar Dist) 505302,Telangana State. Editor: Adula Thirupathi. Email: prajanaava@gmail.com. Phone No: 99484 33277. RNI NO: TELTEL/2023/87657